ప్రజాశక్తి
బుధవారం 07 డిసెంబర్ 2022
5
కర్నూలు



జెడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

కార్పొరేట్ల కోసమే మోడీ ప్రభుత్వం

- దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- అమరవీరుల జ్యోతి జాతాలో ఎఐకెఎస్ అఖిల భారత నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/ ఆత్మకూరు

మోడీ ప్రభుత్వం సామాన్యుల కోసం కాదని, కార్పొరేట్ల కోసమే ఉందని ఎఐకెఎస్ అఖిల భారత కోశాధికారి కృష్ణ ప్రసాద్, నాయకులు ప్రకాశం మాస్టర్‌లు విమర్శించారు. ఎఐకెఎస్ అఖిల భారత మహాసభల సందర్భంగా తెలంగాణ నుండి ప్రారంభమయిన అమరవీరుల జ్యోతి జాతా మంగళవారం నంద్యాల జిల్లా ఆత్మకూరు మీదుగా కర్నూలు నగరానికి చేరింది. ఆత్మకూరులోని నంద్యాల టర్నింగ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో భూమికోసం, భుక్తి కోసం జరిగిన పోరాటంలో అనేక మంది రైతులు మరణించారని, వారి పోరాట ఫలితంగా మూడు వేల గ్రామాలలో 10 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేశామని, ఆ స్ఫూర్తితో 13 నుంచి కేరళ రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత రైతు మహాసభలను విజయవంతం చేసేందుకు ఈ జాతాను నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఇటీవల కాలంలో ఢిల్లీలో 365 రోజుల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి 750 మంది రైతులు బలిదానం చేశారని, చివరకు కేంద్రం ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిపారు. అనంతరం కర్నూలు సి.క్యాంప్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రకాశం మాస్టర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందని అన్నారు.

అభివాదం చేస్తున్న ఎఐకెస్ నాయకులు కృష్ణ ప్రసాద్, సాగర్, కె. ప్రభాకర్ రెడ్డి, తదితరులు

కార్పొరేషన్ ఏర్పాటు చేసి సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. కర్షకుల, కార్మికుల సమస్యలపై అఖిల భారత మహాసభలో చర్చించనున్నామని, కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటానికి కార్యా చరణ రూపొందించనున్నామని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ జాతా ఉద్దేశమన్నారు. వ్యవసా య చట్టాలపై పోరాడి ఆ చట్టా లను రద్దు చేస్తామని పార్లమెం ట్‌లో ప్రకటించేలా ఢిల్లీ రైతాంగ ఉద్యమం సాగిందన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని, కౌలు రైతులు వ్యవసాయ కూలీలకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఎఐకెస్ జాతీయ నాయకులు ప్రకాశం మాస్టర్

బిజెపికి జగన్ ఒత్తాసు

- ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

బిజెపి విధానాలకు జగన్ ప్రభుత్వం ఒత్తాసు పలుకుతోందని, కేంద్ర విధానాలను మొదట అమలు చేస్తోందని ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రయోజనాల కోసం విభజన హామీల గురించి బిజెపిని ప్రశ్నించడం లేదని అన్నారు. వారే అధికారంలో ఉండి ఎవరి మీద గర్జిస్తారని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోతే జగన్‌కు పుట్టగతులుండవన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు అన్ని పార్టీలు ఒప్పుకున్నా ఎందుకు పెట్టడం లేదని, రాజధానులతో ముడి పెట్టకుండా హైకోర్టు పెట్టే ప్రయత్నం ఎందుకు చేయరని ప్రశ్నించారు. కరువు, అకాల వర్షాలు, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఏకకాలంలో ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కర్నూలు బహిరంగ సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.రామకృష్ణ, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిఐటియు సీనియర్ నాయకులు బి.రామాంజినేయులు, ప్రజా సంఘాల నాయకులు కెవి నారాయణ, నగేష్, అబ్దుల్లా, గురు శేఖర్, జయరాజు, ప్రభాకర్, రాముడు, రాజశేఖర్, అరుణమ్మ, నరసింహులు పాల్గొన్నారు. ఆత్మకూరు బహిరంగ సభలో ఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పుస్తెల సుధాకర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు రాందాస్, రైతు సంఘం జిల్లా నాయకులు మహబూబ్ బాషా, ఎం.స్వాములు, సోమన్న, యాదాటి శ్రీరాములు, రామ్ నాయక్, రణధీర్, రామచంద్రుడు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు మంగళవారం పలు ప్రభుత్వ , ప్రైవేటు సంస్థల్లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ నేటి సమాజానికి విశ్వ గురువు అని కొనియాడారు. ఆయన రాజ్యాంగ రచన దేశానికే మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి కట్టుబడి పాలక ప్రభుత్వాలు నడుచుకోవాలని కోరారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు సుధాకర్‌బాబు పూలమాలలు వేసి వాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు అశోక రత్నం, దామోదరం రాధాకృష్ణ, పోతుల శేఖర్ పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ కళాశాలలో..

నగరంలోని స్థానిక సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రిన్సిపల్ డాక్టర్ వివి. సుబ్రహ్మణ్య కుమార్ ఇతర అధ్యాప కులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ శివప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ నాగన్న, డాక్టర్ సునీల్ కన్నా పాల్గొన్నారు.

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో

సిల్వర్ జూబ్లీ కళాశాలలో
అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న లెక్చరర్లు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..
అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న లెక్చరర్లు

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న
ఉపాధ్యాయులు, తదితరులు

కర్నూలు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ పి.కళావతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ అధ్యాపకులు ఆర్ రోషన్న, ఎ.వెంకటస్వామి నాగరత్నమ్మ మాదన్న పాల్గొన్నారు.

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని నగరంలోని స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అఖండ మహేంద్ర బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్లో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ఆ పార్టీ నేతల ఘనంగా నివాళులు అర్పించారు. జహంగీర్ ,అమీర్, అశ్వ హుస్సేన్ అబ్దుల్లా చాంద్ బాషా పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు

అంబేద్కర్ లాయర్ల సంఘానికి స్ఫూర్తి

కార్పొరేషన్ : స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం అనే అంబేద్కర్ ఆదర్శాలను మనం ఆదర్శంగా తీసుకుని, మత ఆధిపత్య విభజన శక్తుల దాడి నుంచి రాజ్యాంగాన్ని రక్షించాలని సీనియర్ న్యాయవాది కర్నూలు, ఎపి హైకోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.జయరాజు అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ మహాపరినిర్వాణ దివస్(వర్ధంతి)ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వై.జయరాజు మాట్లాడుతూ దేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవ, త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి కె.రంగడు, ఎం.సుబ్బయ్య, ఎ.మాదన్న, జాయింట్ సెక్రటరీ, ఎం.వంకటేశ్వర్లు, ఎన్.మహేష్,ఎన్.నాగప్ప,ఎస్.రాజేష్, బి.చంద్రుడు, రఘు, ప్రభాకర్ రెడ్డి, రవికాంత్, సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

23వ వార్డు శ్రీరామ నగర్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కెవిపిఎస్ వార్డు అధ్యక్షులు జాన్ సన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కె. ఈశ్వరయ్య హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె. ఈశ్వరయ్య, కెవిపిఎస్ నగర గౌరవాధ్యక్షులు ఆర్.నరసింహులు, కెవిపిఎస్ వార్డు కార్యదర్శి పి.బాబు రావు మాట్లాడారు. కెవిపిఎస్ వార్డ్ కమిటీ సభ్యులు పి.నాగరాజు, బి.రామ్, ఆర్. శ్రీనివాసులు, ఎస్.పాండు, కే. మదిలేటి వై.హనుమంతు, ఎన్. మలకల్, ఎం. చెన్నయ్య,వై.తిమ్మప్ప, సురేష్, వెంకటేష్,భాస్కర్, సిపిఎం వార్డు కార్యదర్శి టి.సుంకన్న, ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

– కెవిపిఎస్ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జోహరాపురంలో కెవిపిఎస్ నాయకులు మౌలాలి అధ్యక్షతన కర్నూలు కెవిపిఎస్ ఓల్డ్ సిటీ కమిటీ కెవిపిఎస్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రమణ, గురుస్వామి అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో రంగస్వామి, నాగరాజు, దాసు, సంసోను, కుమార్, మద్దిలేటి, మాసుమ్, రాము, కష్ణ, సురేష్, నూర్ వలి, బహదూర్, అబ్దుల్లా,

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఈశ్వరయ్య

అనిల్, మధు పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రేపల్లె పెదబాబు కల్లూరు ఇందరమ్మ కట్ట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ న్యూ సిటీ అధ్యక్షులు ఏసు రాజు, కార్యదర్శి భాస్కర్ ఇంద్ర, మాజీ కార్పొరేటర్ టి రాముడు, జిల్లా కమిటీ సభ్యులు రోషన్న, గురు స్వామి, రమణ, విజయ్ వెంకట్ స్వామి, నాయకులు పాల్గొన్నారు. నగరంలోని శరీన్ నగర్లో ఇంద్ర గాంధీ నగర్, శ్రీరామ్ నగర్, జోహరాపురం వార్డు కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

ఇందిరాగాంధీ నగర్‌లో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ వర్ధంతి సభలో
మాట్లాడుతన్న పెద్దబాబు

సమాజ స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి వైస్ ఛాన్సలర్ ఆనందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అయిన అంబేద్కర్ జీవిత విశేషాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. యూనివర్సిటీ అధ్యాపక , బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న విసి

అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి స్ఫూర్తి

టిడిపి కర్నూల్ ఇంచార్జ్ టి.జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని కర్నూలు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని మౌర్యఇన్ లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టిజి భరత్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలు గుర్తుచేసుకున్నారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి రాజ్యాంగాన్ని తయారు చేసుకుంటున్నాయన్నారు. మన రాజ్యాంగానికి ప్రపంచంలోనే ప్రత్యేకమైన గుర్తింపు ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో ఫాలో అవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

అబేంద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టిజి.భరత్

రూ.924.743తో వార్షికబడ్జెట్‌కు జడ్‌పి ఆమోదం

- వలసలు, కల్తీ విత్తనాల సమస్యలు గాలికి
- స్త్రీ శిశు,పౌరసరఫరాల, డిఆర్‌డిఎ శాఖలపై సమీక్ష
- అసంపూర్తిగా ప్రజాప్రతినిధుల హాజరు
- ప్రతిపక్షం,ప్రశ్నించేవారు లేకనేనా ?

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లా పరిషత్ 2023–2024 వార్షిక అంచనా బడ్జెట్‌ను రూ.924.743 కోట్లతో ప్రవేశపెట్టి ఆమోదించింది. ఉమ్మడి జిల్లాలో 53 మండలాలకు ప్రజా పరిషత్ సంబంధించి 2022–23 సంవత్సరం సవరణ బడ్జెట్ , 2023 –24 సంవత్సరం అంచనా బడ్జెట్‌ను ఫిబ్రవరిలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రభుత్వానికి నివేదిం చుటకు సర్వసభ్య సమావేశానికి ముందుగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా పరిషత్ బడ్జెట్ రూ.12.850 కోట్లు, ప్రజా పరిషత్ అనుబంధ శాఖల బడ్జెట్ రూ.911.893 కోట్లు మొత్తం బడ్జెట్‌ను రూ.924.743 కోట్లతో ప్రవేశపెట్టి ఆమోదించింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేందనాథ్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా కలెక్టర్లు కొటేశ్వరావు, డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ , జెడ్పి సిఇఒ నాసర రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు పాల్గొన్నారు. సభలో ముందుగా కీర్తిశేషులు ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి, ఆలూరు ఎంపిపి సుభాషిణిల అకాల మరణానికి సంతాపం తెలిపారు.

గుడ్డు పై గళం విప్పిన సభ్యులు

సర్వసభ్య సమావేశంలో మూడు అంశాల అజెండాతో చర్చించారు. డిఆర్‌డిఎ స్త్రీ, శిశు సంక్షేమం, పౌరసరఫరాల శాఖ లపై అధికారులు నివేదిక ప్రవేశపెట్టగా జడ్‌టిసిలు, ఎంపీలు పలు సమస్యలను అడిగి పరిస్కారం చేయాలని విన్నవించారు. ముఖ్యంగా స్త్రీ శిశు సంక్షేమ పథకాలలో భాగంగా జగనన్న గోరుముద్ద అందించడంలో పిల్లలకు, గర్భిణులకు గుడ్డు, బాలామృతం అందించడం లేదని కోడుమురు జడ్‌పిటిసి హరినాథ రెడ్డి ఆరోపించగా ఇదే సమస్యపై జూపాడుబంగ్లా, క్రిష్ణగిరి, కర్నూలు, మండలాల జడ్‌పిటిసిలతో పాటు ఉమ్మడి జిల్లాలో ఇదే సమస్యను ప్రస్తావించారు. కొన్ని మురిగిన గుడ్లు కూడా పిల్లలకు వడ్డిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కల్పించుకుని మాట్లాడుతూ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఫీల్డ్‌లో సమస్యలను పరిశీలించాలని, థర్డ్ పార్టీతో పరిశీలన చేయిస్తామని అందరూ కూడా అప్రమత్తతతో పని చేయాలని అన్నారు. దీనిపై అవసరమైతే విజిలెన్స్ విచారణ కూడా చేయిస్తామన్నారు.

ఎవరెవరు ఏమన్నారంటే

కొత్తపల్లి జడ్‌పిటిసి మాట్లాడుతూ నాగంపల్లిలో సహకార సొసైటీలో రూ.9 కోట్ల అవినీతి అక్రమాలు జరిగాయని, చాలా మంది రైతులకు రుణాలు కూడా అందడం లేదని దీనిపై విచారణ జరపాలని కోరారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ విచారణ చేస్తామన్నారు. రుణాలపై కెడిసిసి సిఇఒ మాట్లాడుతూ పాత రుణాలు చెల్లింపుపై కొత్త రుణాలు ఇవ్వడం ఉంటుందని ఆ దిశగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసుకుంటే రుణాలకు చర్యలు తీసుకుంటామన్నారు.

క్రిష్ణగిరి జడ్‌పిటిసి కెఇ సుభాషిణి మాట్లాడుతూ కోయిలకుంట్ల కంబాల పాడుకు రోడ్డు సరిగా లేదని చాలా సార్లు సమస్యను అడుగుతున్నా పరిస్కారం చేయలేద న్నారు. దీనికి అధికారులు స్పందిస్తూ త్వరలో రోడ్డు నిర్మాణం పనులను చేపడతామన్నారు. కర్నూలు ఎంపిపి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కర్నూలు నుండి ఉల్చాల రేమటకు వెళ్లే రహదారి వెడల్పు చేయాలని రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత సమావేశంలో అడిగినా నేటికి సమస్య పరిస్కారం చేయలేదన్నారు. దీనిపై కలెక్టర్ కొటేశ్వరావు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారంలోగా పూర్తి నివేదిక తనకు అందించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్య పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రోటోకాల్‌పై చర్చ

జిల్లాలో అధికార కార్యక్రమాలకు జడ్‌పిటిసి ఎంపిపిలకు ప్రోటోకాల్ పాటించడం లేదని సభ్యులు ఆరోపించగా ఆర్థిక మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలని ప్రతి అధికారిక పనుల్లో జడ్‌పిటిసి, ఎంపిపిలకు సర్పంచులకు ప్రోటోకాల్ అమలు చేయాలని లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

వలసలు, తాగు సాగు నీరు, కల్తీ పత్తి విత్తనాల సమస్య గాలికి

జిల్లాలో ముఖ్యంగా అధిక స్థాయిలో పశ్చిమ ప్రాంత గ్రామాల నుండి వలసలు వెళ్తున్నా ఉపాధి అవకాశాల కల్పనపై ఏ ఒక్కరూ మాట్లాడలేదు. రానున్న వేసవిలో తాగడానికి నీళ్లు, ప్రస్తుతం పంటలకి హంద్రీనీవా, కెసి కెనాల్ కింద వేసిన పంటలకు నీటిని ఇవ్వాలని రైతులు ఆందోళనలు చేస్తున్న వాటి సమస్యలపై కనీసం నోరువిప్పని ప్రజాప్రతినిధులు సభ్యులు, జిల్లాలోకల్తీ పత్తి విత్తనాల వల్ల లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతులు ఆందోళన చెందుతున్నా సభ్యులు ప్రస్తావించలేదు.

పలువురు ప్రజాప్రతినిధుల గైర్హాజరు

ఇప్పటిదాకా నాలుగు ప్రజాపరిషత్ సమావేశాలు జరిగాయి ఇప్పటిదాకా ఉమ్మడి జిల్లాలో ఉన్న 14 మంది ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. ఎంపీలు ఇద్దరు కూడా ఒక్కసారి కూడా హాజరు కాలేదు. ప్రజాసమస్యలపై మాట్లాడి న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులు 3 నెలలకు ఒకసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశాలకు హాజరు కాకపోవడం విడ్డూరం. ఒక్క అధికారి సమావేశానికి రాకుంటే నోటీసులు జారీ చేస్తాం అంటున్న చైర్మన్, మంత్రులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు గురించి ఎందుకు నోరుమెదపడం లేదని అధికారులు చర్చిస్తున్నారు.

హోంగార్డుల సేవలు ప్రశంసనీయం :ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోలీసు శాఖలో హోంగార్డుల విధులు సేవలు ప్రశంసనీయమని కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ అన్నారు. కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో మంగళవారం 60వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండి గౌరవ వందనం ఎస్‌పి స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. బెలూన్లను ఎగురవేశారు. ఈ సంధర్భంగా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ... పోలీసులతో సమానంగా హోంగార్డుల సేవలు అందిస్తుండటం అభినంద నీయమన్నారు. 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి టెక్నికల్, సిసిటిఎన్ఎస్, కోర్టు డ్యూటీలు, కంప్యూటర్ విధులు, అన్ని బందోబస్తు విధులలో బాగా పని చేస్తున్నారన్నారు. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారన్నారు. క్రైమ్ , కంప్యూటర్ వర్క్, టెక్నికల్, కోర్టు , వృత్తి నైపుణ్యం వంటి ప్రోఫెషనల్ వర్క్స్ వ్యక్తిగతంగా స్వీయ ప్రేరణతో నేర్చుకోవాలన్నారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాలన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందితో సమానంగానే హోంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో సిబ్బంది విజేతలకు ఎస్‌పి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ ఎమ్. మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్‌పి. అడ్మిన్ డి. ప్రసాద్, డిఎస్‌పిలు వై. రవీంద్రా రెడ్డి , ఇలియజ్ భాషా, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, డిపిఒ ఎఒ సురేష్ బాబు, కర్నూలు టు టౌన్ సిఐ శ్రీనివాసులు, ఆర్‌ఐలు రమణ, రవికుమార్, శివారెడ్డి, ఆర్‌ఎస్‌ఐ, పోలీసు, హోంగార్డు సిబ్బంది ఉన్నారు.

హోంగార్డు కమాండెంట్‌ను అభినందిస్తున్న ఎస్‌పి

యువకుడి ప్రాణం తీసిన బైకు అతివేగం

ప్రజాశక్తి-సి బెళగల్

బైకుపై మోజు పడి తోటి మిత్రుల బైకును దాటవేసే క్రమంలో అతి వేగంతో అదుపు తప్పి బోయ వినోద్ (21) నిండు ప్రాణం పోగొట్టుకున్నాడు. ఈ ఘటన సోమవారం రాత్రి 10 గంటల సమయంలో గూడూరు మండలం జూలకల్లు సమీపంలో చోటుచేసుకొంది. పూర్తి వివరాలోకి వెళితే బెళగల్ కు చెందిన మల్లికార్జున,వినోద్ లు వాలంటీర్లు నంద్యాల నుండి వచ్చిన మిత్రుడు రాజేష్‌తో కలసి బెళగల్ లోని ఓ శుభకార్యంలో పాల్గొన్నారు. రాత్రి మిత్రుడు రాజేష్ ను కర్నూలులో వదిలిపెట్టేందుకు రెండు బైకులపై బయలుదేరారు. జూలకల్ సమీపంలో ఒకరిబైకును మరొకరు అతి వేగంతో దాటవేస్తుండగా పల్టీలు కొడుతూ పొలాలలో పడి తీవ్రంగా గాయపడ్డారు. అటుగా బస్సులో బెళగల్ కు వస్తున్న కొందరు గమనించి వారిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ముగ్గురిలో వినోద్ మతి చెందగా మల్లికి రక్తగాయాలు, రాజేష్ పరిస్థితి విషమంగా ఉందనీ పోలీసులు తగు విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

బిసి గర్జనకు తరలిన.. వైసిపి నేతలు

ప్రజాశక్తి - చిప్పగిరి

బీసీ గర్జనకు తరలి వెళుతున్న వైసిపి నేతలు

మండలంలోని వివిధ గ్రామాలలోని వైసిపి బీసీ నేతలు, కార్యకర్తలు విజయవాడలో నేడు జరిగే బీసీ గర్జన సభకు వైసిపి వైస్ ఎంపీపీ నరసింహులు, ఎంపిటీసీలు సుంకన్న, భీమ లింగ వైసిపి నాయకులు రాజన్న, బాలకృష్ణల ఆధ్వర్యంలో వాహనాలలో మంగళవారం బయలుదేరారు. వికేంద్రీకరణతోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అలాగే మూడు రాజధానులకు మద్దతుగా విజయవాడలో ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే బీసీ గర్జనకు వైసిపి బీసీ నేతలు తరలి వెళ్లారు.

ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మించాలని బైక్ యాత్ర

ప్రజాశక్తి - ఆదోని

సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చిన నాయకులు

ఆర్‌డిఎస్ కుడి కాలువను 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలని కోరుతూ ఎమ్మిగనూరు నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు రాయలసీమ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో బైక్ యాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీసీ ఎమ్మిగనూరు డివిజన్ నాయకులు మహేంద్ర, ఏనుగుబాల రాజు, పాండు, బద్రి, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింహయ్య, ఆర్‌సీసీ నాయకులు రాజ్ కుమార్, ఆర్‌సీసీ రాష్ట్ర నాయకులు ప్రతాప్, ఆర్‌సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంతరెడ్డి మాట్లాడారు. వెనుకబడిన కర్నూల్ పశ్చిమ ప్రాంతానికి వరదాయినిగా ఉన్న ఆర్‌డిఎస్ కుడి కాలువను 8 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నిర్మించాలని కోరుతూ ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ యాత్ర చేస్తున్నామని అన్నారు. కరువు, వలసలు ఆగాలంటే ప్రాజెక్టుల నిర్మాణమే శరణ్యమన్నారు. ఇది రాజకీయ పార్టీ కాదని, ఏ రాజకీయ పార్టీకి అనుబంధమైన వేదిక కాదని, ఇది ప్రజా సంఘమని ఈ సంఘం తరపున చేస్తున్న ఉద్యమాల్లో ఎవరైనా పాల్గనోచ్చని తెలిపారు. స్వార్థ రాజకీయ తప్పుడు నిర్ణయాల వలన ఇక్కడ కరువు, వలస, వెనుకబాటుతనం ఉందని అన్నారు. ఈ పరిస్థితి పోవాలంటే అందరం కలిసి రాజకీయాలకు అతీతంగా పోరాడాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీసీ నాయకులు రవివర్మ, అనిల్, రామాంజి, ఎస్‌విఎస్ నాయకులు నవీన్, వీర, మహేష్, ఏఐఎఫ్‌టీయు నాయకులు గంగన్న పాల్గొన్నారు.

టిడిపి బీసీ సాధికార సమితి (ఈడిగ) అధ్యక్షుడిగా శంకర్ గౌడ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

టిడిపి బీసీ సాధికార సమితి (ఈడిగ) కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులుగా ఎన్నికైన శంకర్ గౌడ్‌కి ఆ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దయాసాగర్, మండల కన్వీనర్ పార్లపల్లి మల్లికార్జున, టౌన్ అధ్యక్షుడు రంగస్వామి గౌడ్, రంగన్న, వడ్డే కృష్ణ, పలువురు అభినందనలు తెలియజేశారు. కలగొట్ల శంకర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

రాజకీయాల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

- నారా లోకేష్‌ను కలిసిన సూరం భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

లోకేష్‌ను కలిసిన సూరం భాస్కర్ రెడ్డి కుటుంబం

రాబోయే ఎన్నికల్లో ఆదోని అసెంబ్లీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా యువతకు అవకాశం ఇవ్వాలని మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబును హైదరాబాదులో కలిశామని టిడిపి సీనియర్ నాయకుడు సూరం భాస్కర్ రెడ్డి తెలిపారు. తనతో పాటు కుటుంబ సభ్యులందరూ కలిసి కోరడం జరిగిందని ఆదోని టిడిపి యువ నాయకుడు శరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ పటిష్టత కోసం పాటుపడుతూ ఉండాలని, అధిష్టానం పార్టీ కోసం కష్టపడే వారిని ఎన్నడూ మరవపోదని లోకేష్ భరోసా ఇచ్చారన్నారు.ఆదోని నుండి యువతకు అవకాశం కల్పించాలని ఆయనను కోరగా పార్టీ కార్యక్రమాలు చేస్తూ ఉండాలని పరిగణలోకి తీసుకుంటామని లోకేష్ తెలిపారన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే వారిని టిడిపి అధిష్టానం ఏనాడు మరవదని అలాంటి వారికి తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని లోకేష్ బాబు తెలిపినట్లు ఆయన అన్నారు. లోకేష్ బాబును కలిసిన వారిలో శరణ్ కుమార్ రెడ్డి భార్య భార్గవి కూడా ఉన్నారు.

విద్యుత్ తీగలతో వరి గడ్డి దగ్ధం

ప్రజాశక్తి - ఆలూరు

అధికారులను నిర్బంధించిన గ్రామస్తులు

వరిగడ్డితో అరికేర గ్రామంలోకి వెళున్న ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్‌లు తగిలి షాట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి వరిగడ్డి కాలిపోయింది. దీంతో సమాచారం తెలుసుకున్న విద్యుత్ అధికారులు గ్రామానికి చేరుకోగా ఆగ్రయించిన గ్రామస్థులు విద్యుత్ అధికారులను నిర్బంధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుప్పగల్ నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ వైర్లు వ్రేలాడటం,ఇనుప స్తంభాలు ప్రమాద స్థితిలో ఉన్నాయని సమస్యను పరిష్కరించాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయిందని తెలిపారు. గ్రామంలోని బసవన్న గుడి దగ్గర విద్యుత్ అధికారులు ఎస్‌ఎల్ఐ కొండారెడ్డి,ఎల్ఐ దేవేంద్ర నాయక్,ఏఎల్ఎం సోమ శేఖర్‌లను నిర్బంధించారు. చివరికి రాతపూర్వకంగా 10 రోజులలో సమస్యను పరిష్కరిస్తామని రాసి ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించారు.

పంట దిగుబడి ప్రయోగం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని గుడికల్ గ్రామ పరిధిలో వెంకన్న రైతు పొలంలో వరి పంట దిగబడిని వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి లెక్కించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణాంక ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రైతుల పండిస్తున్న పత్తి, వరి పంటలలో దిగుబడిని పొడవు 5 అడుగులు పొడవు 5 అడుగులు వెడల్పు విస్తీర్ణంలో తీసిన పంట నీటి శాతంను తీసివేసి వచ్చిన దిగుబడిని ఎకరాలలో లెక్కించి పంపించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అసిస్టెంట్లు, సిబ్బంది వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయని పాలకులకు తరిమి కొట్టండి : టిడిపి

ప్రజాశక్తి - కౌతాళం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ తిక్కా రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యలేని పాలకులకు రాబోయే ఎన్నికలలో తరిమికొట్టాలని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ తిక్కా రెడ్డి పేర్కొన్నారు. ఇదే మీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మంగళవారం కౌతాళంలో ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో అధిక ధరల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి పనులు కట్టలేకపోతున్నారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో వస్తుందని సమస్యలు అన్ని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, టిడిపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటపతి రాజు, నాయకులు కొట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్ రాజానందు కాశీ విశ్వనాథ్ సిద్ధు, మంజు తదితరులు పాల్గొన్నారు.

➤అధిక ధరలను నియంత్రించలేని పాలకులు అధికారం నుండి దిగిపోవాలని మంత్రాలయం టిడిపి సీనియర్ గోతుల దొడ్డి ఉల్లిగయ్య క్లస్టర్ ఇంచార్జ్ అడివప్ప గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కరణి గుడి కంబాలి గ్రామాలలో ఇదే మీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిత్యవసర ధరలు పెరగడంతో పేద ప్రజలు కొనలేక తినలేక అల్లాడిపోతున్నారన్నారు. త్వరలో టిడిపి అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, నాగేశ్వరరావు, గోపాల్ నాయక్, రామలింగ, సిద్ధప్ప గోవిందు పాల్గొన్నారు. **ఆదోని :** పట్టణంలో శుక్రవారం పేట్ 41వ వార్డులో, 14వ వార్డులు కార్బన్ పేటలో చిన్న మార్కెట్ దగ్గర మారెమ్మ అవ్వ, సుంకులమ్మ అవ్వ గుడిలో దగ్గర ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆదోని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. అంతకుముందు ఓ పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు గిడ్డి శంకర్, బాలాజీ, సున్నం బట్టి లక్ష్మన్న, మల్లికార్జున, హనుమంతు, శివ, మహానంది, గిడ్డయ్య, యువరాజ్, తిమ్మప్ప, మునియప్ప, హుసేని, మహేంద్ర పాల్గొన్నారు. **దేవనకొండ :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇదేమి కర్మ మండలంలోని కరివేముల, తెర్నేకల్ గ్రామంలో మంగళవారం మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి వైసిపి పాలనతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బడి గింజల రంగన్న, ఉచ్చిరప్ప, రామారావు నాయుడు, మల్లయ్య, మల్లికార్జున గౌడ్, మాలిక్ బాష, గిడ్డయ్య గౌడ్ ,జనార్ధన రెడ్డి, వెంకటస్వామి గౌడ్, పురుషోత్తం గౌడ్, మస్తాన్, లతీఫ్, నాగేష్, తిమ్మప్ప, చిన్న రాముడు, ఆంజనేయ పాల్గొన్నారు. **నందవరం :** మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వైసిపి మూడున్నర సంవత్సరాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అధికార పార్టీ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, రఘు మూర్తి స్వామి, ఖాసీం వలి, చిన్న రాముడు, బండే గురు స్వామి, వెంకట రామిరెడ్డి, రైస్ మిల్ నారాయణరెడ్డి, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, భార్గవ్, దావీదు, బాలరాజు, రామకృష్ణ రెడ్డి, అదిశేషు, పరుసరాముడు, ఈరన్న, కొండయ్య, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మీనాక్షి నాయకుడు

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఉల్లిగయ్య, టిడిపి నేతలు

బాబు పర్యటనంతోనే వైసిపి బిసి గర్జన : టిడిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి

జిల్లాలో చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రోగ్రాం సక్సెస్ కావడంతో వైసిపిలో దడ మొదలై రాయలసీమ బిసి గర్జన కార్యక్రమం చేపట్టారని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి తిక్కారెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక పరిమళ ప్యారడైజ్ హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. మూడున్నర ఏళ్ల తరువాత వైయస్సార్ పార్టీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఇప్పుడు రాయలసీమ గుర్తొచ్చిందాన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల్లో రాయలసీమకు ఏమి చేశారని ప్రశ్నించారు. రాయలసీమ బిసి గర్జన విఫలం అయిందన్నారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయలేక, అబద్ధపు మాటలు చెపుతూ కాలయాపన చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, చావిడి వెంకటేష్, తెలుగు యువత జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, మాధవరం అమర్నత్ రెడ్డి, కష్టా మోహన్ రెడ్డి,సుంకప్ప,యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు,యం పి టి సి వెంకటేష్, వట్టేప్ప గారి నరసింహులు, మేకల నరసింహులు తదితరులు పాల్గొన్నారు. **రాజకీయ లబ్ధి కోసమే సీమ గర్జన : జనసేన ఆదోని :** రాజకీయ లబ్ధి కోసమే వైఎస్ఆర్పిపి సీమ గర్జన నిర్వహించిందని ఈ గర్జన వల్ల రాయలసీమకు ఏమి ప్రయోజనం కలిగిందో చెప్పాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప స్పష్టం చేశారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేరుకు మాత్రమే జెఎసీ ఆధ్వర్యంలో గర్జన నిర్వహిస్తున్నామని, వైకాపా నాయకులు అనేక వాహనాల్లో తమ అనుచరులను తరలించి వైకాపా గర్జనగా దాన్ని నిరూపించారన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాజశేఖర్,ప్రకాష్ ఉన్నారు. **ఆలూరు :** వైసిపి ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ ఒలకబోస్తూ మోసం చేస్తోందని టిడిపి రాష్ట్ర నాయకులు సి.నారాయణరెడ్డి, రాంనాద్ యాదవ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ కోట్లసుజాతమ్మ అదేశాల మేరకు మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్పంచ్ మోహన్ రాజు, భాస్కర్, దేవేంద్రప్ప, చంద్రశేఖర్, రమేష్, కొమ్ము రామంజి,అంజినయ్య,దేవేంద్రప్ప,రాముయదవ్ పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి పార్టీ కట్టుబడి ఉంది : బివి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అంబేద్కర్ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న బివి జయనాగేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు

దళితుల అభ్యున్నతికి టిడిపి కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివిజి యూనివర్సిటీ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గురించి టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మాధవరావు దేశాయ్, కలిముల్లా తాలూకా మైనార్టీ ప్రధాన కార్యదర్శి తురెగల్ నజీర్ అహ్మద్, టిడిపి మున్సిపల్ కౌన్సిల్ లీడర్ దయాసాగర్, కొండయ్య చౌదరి, మధుబాబు తదితరులు పాల్గొన్నారు. **కోట్ల క్యాంప్ ఆఫీస్‌లో..** కోట్ల క్యాంప్ కార్యాలయం నందు టీడీపీ నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, జి. అల్తాఫ్,ముగతి వీరారెడ్డి, యన్.సురేష్ కుమార్, కె. యం.డి.జబ్బార్, బురుగుల బట్టి నరసన్న, బెస్త హనుమంతు,తెలుగు మహిళా నాయకురాలు గోకారమ్మ, రోజా ఆర్ఫ్ ఉసేని, బనవాసి శ్రీ కాంత్ రెడ్డి, మాసుమాన్ దొడ్డి శ్రీనివాసులు, కడివేళ్ల ఉరుకుందు గౌడ్, గుడికల్ కోలంట్ల వెంకటేష్, టిడిపి టౌన్ ఎస్సి సెల్ నాయకులు దర్జి మోషన్న, కంపాడు చిన్న రంగన్న, ఎస్. సాల్మన్, జాలవాడి ఏసన్న, పి. సురేష్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, ఆఫ్గాన్ వలిబాషా,కోట్ల క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ కోడెగంటి శంకరన్న తదితరులు పాల్గొన్నారు. **ఆదోని:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేద్దామని టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైసిపి నిరంకుశ పాలనను స్వస్తి పలకాలని అన్నారు. కౌన్సిలర్ రంగన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జయరామ్, మురళి, బాబు, ఈరన్న, రాము, నాగరాజ్, ఐసి రామకష్ణ, గుల్లే, శాంతి, కుమారి, జగదీష్, చక్రవర్తి, రంగస్వామి నాయుడు, బుద్ధారెడ్డి, వెంకటేష్, సుబ్బు, రాజు, మహాదేవ్ నాయకులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో తాగునీటి బోరు

ప్రజాశక్తి - కోసిగి రురల్

బోరు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆర్లబండ గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉందని మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా.. వెంటనే స్థానిక శాసనసభ్యులు. వై బాలనాగిరెడ్డి సొంత నిధులతో మంగళవారం బోరు వేయించారు. తాగునీటి సమస్యను తీర్చుతున్నందుకు ఆర్లబండ గ్రామస్తుల తరపున వైసిపి నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు ఎంపీటీసి గౌళ్ళ తాయమ్మ, గౌళ్ళ పరుశురాం, హనుమప్ప,గౌళ్ళ గాదిరెడ్డి, మజ్జిగ హనుమంతు,కురువ యంకన్న,కాశీం,హాజీ బాషా,హెచ్ అంజినయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికి భరోసా కల్పించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - దేవనకొండ

దేశంలో ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన వలసలు జరుగుతున్నాయని, ఉపాధి హామీకి భరోసా కల్పిస్తూ ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న నేపథ్యంలో తెర్నేకల్ గ్రామంలోని నాయకులు ఈశ్వర్ రెడ్డి భవన్‌లో పరమేశ్ అధ్యక్షతన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకు ఉపాధి కరువవుతుందన్నారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-గోనెగండ్ల

వికలాంగుల సామాజిక అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందిస్తామని మండల తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ తిమ్మారెడ్డి అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అక్షయ మండల వికలాంగుల సమాఖ్య సెక్రెడ్ సంస్థ ఆధ్వర్యంలో గోనెగండ్లలో మంగళవారం ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. వీల్ చైర్లు, పోషకాహార కిట్లు, జీవనోపాధికి రూ.40 వేల ఆర్థిక సాయం, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈపిఓఆర్‌డి నగేష్, వేముగోడు ఉరుకుంద రెడ్డి, మాజీ సర్పంచ్ రంగముని, సెక్రెడ్ సంస్థ సిఓ రామాంజనేయులు, ఏసిసి ఎర్రి స్వామి, అక్షయ వికలాంగ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి అంబేద్కర్

ప్రజాశక్తి - నందవరం

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నందవరం పంచాయతీ ఆఫీస్ నుండి బస్టాండ్ ఆవరణ వరకు అంబేద్కర్ చిత్రపటంతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పాల్గొని మాట్లాడారు. నందవరం గ్రామం మేజర్ పంచాయతీలో అంబేద్కర్ విగ్రహం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మండలంలో పాలకులు నిర్లక్ష్యం వల్ల దళిత గిరిజనులకు స్వేచ్ఛ, సమానత్వము లేకుండా బానిసలుగానే చూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే హాలహర్విలో వైకాపా నాయకులు తిమ్మప్ప, కనకవీడు గ్రామంలో కెవిపియస్ మండల అధ్యక్షులు రాజుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, జిల్లా కన్వీనర్ మణికుమార్ మాదిగ, నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప, నియోజకవర్గ అధ్యక్షులు బాణాల కర్రన్న, ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు పెద్ద ముష్టి అబ్రహం, మండల కార్యదర్శి సురేష్ సుమాల, మండల నాయకులు భాస్కర్, రాజు, సత్యన్న, దేవదాసు తదితరులు పాల్గొన్నారు. **చిప్పగిరి :** మండల కేంద్రమైన చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేమకల్లు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు నెట్టికల్లు, ఆనందు, విరేష్, ఎల్ఐసి రామాంజని పూలదండలు వేసి నివాళులర్పించారు. **మాలమహానాడు ఆధ్వర్యంలో.. ఆదోని:** పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కల్లుపోతుల సురేష్ మాట్లాడారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వైపి కృష్ణ మోహన్, జిల్లా అధ్యక్షుడు జైభీమ్ సాయిరామ్, నరసింహులు, పాల్గొన్నారు. **మంత్రాలయం :** అంబేద్కర్ ఆశయ సాధనలో మనమూ భాగస్వామ్యులం అవుదామని బియస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, నియోజకవర్గ నాయకులు బి. రవికుమార్, ఇంచార్జీ సామేల్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ జైభీమ్ యంఆర్పియస్ నియోజకవర్గ ఇంచార్జీ అనిల్ అన్నారు. తాలూకా కమిటీ అధ్యక్షులు సన్నక్కి కర్రెన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. చిలకలడోన దేవపుత్ర, విజేయుడు మారెప్ప తదితరులు పాల్గొన్నారు. **ఆస్పరి :** ప్రపంచ మేధావి రాజంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, మసాలా ప్రకాష్ అన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో నాయకులు, దళిత సమాఖ్య జిల్లా కన్వీనర్ చిన్నహట నాగరాజు, మండల అధ్యక్షులు నల్ల మల్లేష్, దళిత నాయకులు పెద్ద హేట విరుపాక్షిలు గ్రామా సచివాలయలలో సిబ్బంది అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ నాయకులు నరసప్ప,మండల యూత్ మహానంది,వీరేష్, సందీప్, అక్బర్, మునస్వామి, రాజు,మహీంద్రా,శంకర్,సతీష్ పాల్గొన్నారు. **కౌతాళం :** మండలంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌతాళం వైసిపి నాయకులు దేశాయి ప్రహ్లాద చారి, మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, సర్పంచ్ పాల్ దినకరన్, మాజీ సర్పంచ్ అవతారం, ఉప సర్పంచ్ తిక్కయ్య, నాయకులు వడ్డే రాముడు అబ్దుల్ సమద్, రాజా అహమ్మద్, రామకష్ణ, ఎమ్మార్పీఎస్ దళిత నాయకులు రాజబాబు తిమోతి మారెప్ప తదితరులు పూలమాలలో నివాళులర్పించారు. **హోళగుంద :** ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆంధ్రప్రదేశ్ అన్నారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. బీసీ నాయకులు దిడ్డి వెంకటేష్ ,దళిత నాయకుల సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు. **ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో .. ఎమ్మిగనూరు :** ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక సుందరయ్య భవన్‌లో అంబేద్కర్ చిత్ర పటమునకు పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం తాలుకా కార్యదర్శి హనుమంతు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అజిత్ పట్టణ కార్యదర్శి విజయ్ మాట్లాడారు. బిజెపి దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోసిస్తోందన్నారు. సూరి, రాజు, రావి, పాల్గొన్నారు. **వైసిపి ఆధ్వర్యంలో ..** వైసిపి పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెయస్. రఘు, వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యాక్షులు రియాజ్ ఆహ్మద్, పట్టణ ప్రధానకార్యదర్శి యూకె. వీరేంద్ర, అధికార ప్రతినిధి కె. సునీల్ కుమార్, పార్లపల్లి జయన్న, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె. రాజశేఖర్, కో ఆపరేటివ్ స్టోర్ చైర్మన్ షబ్బీర్ ఆహ్మద్, సోసైటి చైర్మన్ బండా నాగరాజు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **హాలహర్విలో..** మండలంలోని చింతకుంట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిర్వహించారు. కార్యక్రమంలో ఏమాద్రి, మనోహర్,డిజిటల్ అసిస్టెంట్ సునీల్, వాలంటీర్ కృష్ణ గోవిందు, తదితరులు పాల్గొన్నారు. **గోనెగండ్ల :** దళితులు వెనుకబడిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కరుణాకర్ అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ పెద్దలు ఎస్ బి మన్సూర్, భాస్కర్ రెడ్డి, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ నాయకులు రామన్, తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశం

నందవరంలో..

ఆదోనిలో..

గోనెగండ్లలో..

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE: ADONI
O.S.NO. 250/2021

Between:-
P..Ramakrishna. ...Plaintiff
Vs
VISHWANATHA RAO DIED BY LRS
1) Smt. MALLISHWARI
2) G. MALLIKARJUNA
3) MANJUNATH
4) ERA BHAI
5) UMA DEVI
6) ARUNA. ...Defendants

నోటీసు

పై వ్యాజ్యములో వాది, ప్రతివాదులపై కేసు వేసినందున, పైన కనబరచిన ప్రతివాదులలో 1 మరియు 4 నుండి 6 ప్రతివాదులు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 24-1-2023 ఖుద్దున గాని లేదా వకీలు ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలుపవలెను. 24-1-2023 హాజరు కానీచో కోర్టు వారు ప్రతివాదులకు విరుద్ధంగా తీర్పు ఇవ్వదరని తెలియజేయ డమైనది.

T.L.V. Subramnya Sharma,
Advocate for Plaintiff.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, ADONI
I.A 1339/2018 in O.S. 221 /2017

Between:-
1.Smt. Sreelaxmi. ….Plaintiff
Versus
1.Boya Konda Bojanna and others …Defendants

To,
1.R8) B.Ananthamma w/o Boya sreena D/o Late k.Bojanna ,aged about 48 years, Cultivator, Madikera vaillage, Pattikonda Taluq.
2. R9) Boya Lakshmi w/o Boya Mallesh aged about 22 years,Cultivator, Arekera Village, Alur Taluq. …Respondents

Sir,

Whereas the above named plaintiff has filed suit for declaration and recovery of the possession. The above matter has posted to 12.12.2022. As such you are hereby summoned to appear before this Hon'ble court either in person or through pleader to answer all material questions relating to the above suit in the event of failure to appear before the Hon'ble Court on 12.12.2022 @ 10 : 00 AM you will be treated Ex Parte and further directed to fill statement and to produced all documents on which relive.

HAJI.A.RAZA AHMED
Advocate for Petitioner.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
O.S.NO. 30/2017

బోయ. శ్రీ రాములు. ...వాది
-Vs-
బోయ. రామకృష్ణుడు వగైరా. ... ప్రతివాదులు

2వ ప్రతివాదికి దావా సమన్లు

2.గోర్రె. పద్మావతి భర్త గోర్రె.అన్నాజి రావు,
ఇంటి నెం. 28-85-13, గుడిపాడి గడ్డ
నంద్యాల తాలుకా, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాదుల పైన దావా షెడ్యూలు ఆస్తిని భాగ పరిష్కారం చేసి స్వాధీనం చేయమని మరియు మీన్ ప్రాఫిట్స్‌ను రూ.1,00,000/- లు, తదుపరి రాబోయే మీన్ ప్రాఫిట్స్‌ను ఇప్పించమని మరియు పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వు కోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 30-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 30-12-2022

A. రామ సుబ్బారెడ్డి
A. ప్రభాకర్ రెడ్డి
వాది పరం న్యాయవాదులు
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.NO. 304/2020

M.K.మురళీ మోహన్. ...వాది
-Vs-
S.నయీమ్ పాషా. ...ప్రతివాది

ప్రతివాదికి సమన్లు

S. నయీమ్ పాషా తండ్రి S. సయ్యద్ హుసేన్,
రియల్ ఎస్టేట్ వ్యాపారము, Plot నెం. 358-B
4వ తరగతి ఎంప్లాయిస్ కాలని, గణేష్ నగర్,
కర్నూలు.

పై నంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రామిసరి నోటు బాకి మొత్తము రూ.80,000/- లు, మరియు ముందు వడ్డీ కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 10-01-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 10-01-2023

యం.షఫీవుల్లా అన్సారి
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE, KURNOOL
E.P. No.75/2022 in O.S.No. 56/2021

J. శశికళ మరియు ఇతరులు. ...D.Hr's
-Vs-
U. వీర లక్ష్మన్న (died) మరియు ఇతరులు
వీరి వారసులు
U. విజయలక్ష్మీ మరియు ఇతరులు. ...J.Dr's

NOTICE TO J.Dr's 1 to 5

1. U. విజయలక్ష్మీ భర్త U. వీర లక్ష్మన్న
2. U. ఉపేంద్ర తండ్రి U. వీర లక్ష్మన్న
3. U. నరేంద్ర తండ్రి U. వీర లక్ష్మన్న

పై ముగ్గురు H.No. 76-106-5, 1st floor, గురురాఘవేంద్ర నగర్, బళ్ళారి చౌరస్తా కర్నూలు యందు నివాసం.

4.U. హర్షవర్ధన్ తండ్రి U.వీర లక్ష్మన్న
5.U. నికిల్ తండ్రి U. వీర లక్ష్మన్న

పై ఇద్దరు H.No. 1-28, మిలటరీ కాలనీ, ఎమ్మిగనూరు టౌన్, కర్నూలు యందు నివాసం.

పై నంబరులో D.Hr మీపై డిక్రీ పొంది దరిమిల E.P. Schedule Property ని రిజిస్టర్ చేయమని మరియు స్వాధీనం చేయమని ఇ.పి. దాఖలు చేసి మీకు నోటీసు పంపగా ముట్టనందున , పబ్లికేషన్ ద్వారా మీరు తెలుపడమైనది. ఇందులో J.Dr's అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 22-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 22-12-2022

K.S.శ్రీధర్,
D.Hr పరం న్యాయవాది, కర్నూలు.

సర్దుబాటు ఎందుకోసం

పదోన్నతులు లేనట్లేనా

విద్యాశాఖ పట్ల ఉపాధ్యాయులు అసహనం

టెన్త్ లో ఉత్తమ ఫలితాలకు సర్దుబాటు: డిఇఒ

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఈ విద్యా సంవత్సరం ఆరు నెలలు గడిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ చర్యల పట్ల ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ సమయంలో సర్దుబాటుకు ఎందుకు చేస్తున్నారని విద్యాశాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించిన వారికి ఎక్కడా స్థానాలు కేటాయించలేదు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా 8000 మందికి పైగా ఉపాధ్యాయులు పలు రకాల కేడర్ ల లో పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్కూల్ మ్యాపింగ్ పూర్తయినటువంటి నేపథ్యంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియకు సిద్ధమైంది. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిర్వహించేందుకు ఉప విద్యాశాఖ అధికారులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు పంపారు. ఏ పాఠశాలలో అయితే సంబంధించిన సబ్జెక్టు ఉపాధ్యాయుడు లేకపోతే అదే మండలంలో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని అక్కడ నియమించేందుకు చర్యలు చేపట్టారు. ఉదాహరణకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక సబ్జెక్టుకి ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే మరో పాఠశాలలో ఆ సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేకపోతే ఇద్దరూ ఉన్నటువంటి వారిలో ఒకరిని నియమిస్తారు. మరోపక్క అక్రమంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు తలొగ్గి విద్యాశాఖ ఉన్నతాధికారులు అక్రమ బదిలీలను సర్దుబాటు పేరుతో నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ నేతల సిఫార్సులను పరిగణలోకి తీసుకోరాదని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఉపాధ్యాయులకు ఇటీవల దాదాపుగా 1200 మందికి పైగా స్కూల్ అసిస్టెంట్లుగా గ్రేడ్ 2 హెడ్మాస్టర్లుగా పదోన్నతులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. ఈ ప్రక్రియ నిర్వహించి దాదాపుగా రెండు నెలలు అవుతున్న ఇప్పటివరకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఎక్కడ స్థానాలు కేటాయించలేదు. ఇప్పుడు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను తెరమీదకి తీసుకురావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల బదిలీలు కూడా నిర్వహించాలని ఎన్నో రోజులుగా డిమాండ్ చేస్తున్న విద్యాశాఖ స్పందించడం లేదు. ఇప్పుడు సర్దుబాటు ప్రక్రియతో ఉపాధ్యాయులను మరింత ఇబ్బందుల గురి చేసేందుకు విద్యాశాఖ వ్యవహరిస్తుంది. ఈ వైఖరిని ఖండిస్తూ ఉపాధ్యాయులు ఆందోళనకు కూడా సన్నద్ధమయ్యారు.

టెన్త్ లో ఉత్తమ ఫలితాల కోసం సర్దుబాటు

వెంకట రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సర్దుబాటు చర్యకు పూనుకున్నాం. ఎక్కడైతే సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేకపోతే మరో పాఠశాలలో అదనంగా ఉన్న సబ్జెక్టు ఉపాధ్యాయుడిని ఆ పాఠశాలకు కేటాయిస్తాం. ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియపై ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చిన తర్వాతనే చర్యలు

కర్నూలు జిల్లాలో సర్దుబాటు చేసే పోస్టులు

స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ - 7
స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ -18
స్కూల్ అసిస్టెంట్ బయాలజీ -8
స్కూల్ అసిస్టెంట్ సోషల్ -9
స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ -3
స్కూల్ అసిస్టెంట్ తెలుగు -9
స్కూల్ అసిస్టెంట్ హిందీ- 2
పిఎస్ హెచ్ఎం -95
ఎస్జీటీ తెలుగు -137
ఎస్జీటీ ఉర్దూ - 125
ఎస్జీటీ కన్నడ -5

అధికారులతో మాట్లాడుతున్న డిఆర్డిఎ పిడి అమర్నాథ్రెడ్డి

ఉపాధి లక్ష్యాలు పూర్తి కావాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన లక్షణాలు పూర్తి కావాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లో తన చాంబర్‌లో ఎపిడిలతో ఆయన వారాంతపు సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాల్లో పనులు చేపట్టాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపడుతున్న పనులు త్వరగా పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయా కార్యక్రమాల అమలుకు సంబంధించి సమీక్షించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

విద్యార్థుల మెస్ కాస్మో టిక్ చార్జీలు పెంచాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ బొగ్గుల ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బొగ్గుల ప్రవీణ్ మాట్లాడుతూ ,సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా విద్యార్థులకు కాస్మెటిక్ , మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి బజారన్న, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సుల్తాన్, కిరణ్, జలాల్ పాల్గొన్నారు. సంక్షేమ హాస్టల్లో నెలకొన్న ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అపర మేధావి అంబేద్కర్

అరసం జిల్లా ప్రధాన కార్యదర్శికొత్తపల్లి సత్యనారాయణ

ప్రజాశక్తి పత్తికొండ: అపరమేధావి అంబేద్కర్ అని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. పత్తికొండ మండలం దేవనబండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు నాగేటి ప్రసాద్ అధ్యక్షతన బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల విద్యార్థులు అంబేద్కర్ గురించి చక్కని పాటను పాడారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యన్నాయణ మాట్లాడుతూ అంబేద్కర్ అపరమేధావి అని కొనియాడారు. ఆయన ఒక మహోన్నత శిఖరమని బడుబలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే హక్కులకోసం పోరాడాలి

కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగు కళాశాలలో మానవ హక్కులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విద్యార్థి దశ నుండే తమకు ఉన్న హక్కులకై పోరాడాలని హ్యూమన్ రైట్స్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ చైర్మన్ అబ్దుల్ మునాఫ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక కెవి.సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సదస్సు జరిగింది. హెచ్ఆర్‌సి ప్రొటెక్షన్ చైర్మన్ అబ్దుల్ మునాఫ్ మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి నిర్ణయిం చిందన్నారు. ఇప్పటికీ 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75వ సంవత్స రంలో అడుగుపెడుతున్నందువలన ఈ సందర్భంగా సంవత్సరం పాటు హక్కుల అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

మానవ హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. హెచ్ఆర్‌సి ప్రొటెక్షన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎవి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషుల హక్కుల విషయంలో ఎటువంటి తేడా లేదంటూ అందరూ సమానులే అని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితులైన ఎదురు కోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో స్త్రీలు 100 నంబర్ కి డయల్ చేసి రక్షణ ని పొందొచ్చని తెలిపారు. అదేవిధంగా స్త్రీల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దిశ చట్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి మహబూబ్ బాషా, హెచ్ఆర్సీ ప్రొటెక్షన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎన్ సాల్మన్ రాజు, హెచ్ఆర్‌సి ప్రొటెక్షన్ నేషనల్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ విజయ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు , ఫార్మసీ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న హ్యూమన్ రైట్స్ ఫర్ ప్రొటెక్షన్ చైర్మన్ అబ్దుల్ మునాఫ్

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్టియు నాయకులు

ఓటర్లను యుడైస్ ఆధారంగా పరిశీలించాలి: ఎస్టియు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఎన్నికల నిబంధనావళికి విరుద్ధంగా నమోదు చేసుకున్న ఓటర్లను యుడైస్‌తో పరిశీలించి తొలగించాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. గోకారి, టికె. జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావును వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికలలో ఓటరు నమోదు కోసం ప్రభుత్వ సెకండరీ స్థాయి, ఆపై విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులు 1.11.2016 నుండి 1.11.2022 మధ్య కాలంలో మూడు సంవత్సరాలు పని చేసి ఉండాలన్నారు. నిబంధనలకు తూట్లు పొడిచి, అధికార పార్టి నాయకుల ప్రలోభాలు, ఒత్తిళ్లకు తలొగ్గి, ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయ, అధ్యాపకులకు కౌంటర్ సంతకాలు చేసి అనర్హులకు ఓటర్లుగా నమోదు చేశారన్నారు. అలాంటి బోగస్ ఓట్లను విచారించి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టియు నాయకులు నాగరాజు, ముదాసీర్, షఫీ శేఖర్, గోవింద్, సుధాకర్ గౌడ్, వెంకట్రాముడు, ప్రసాదు, శివనాగిరెడ్డి, నారాయణ, నాగేశ్వరావు పాల్గొన్నారు.

పెయిడ్ బ్యాచ్ జెఎసితో వైసిపి గర్జన : బిజెపి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జెఎసి పేరుతో వైసిపి నిర్వహించిన రాయలసీమ గర్జనలో దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు పోలంకి రామస్వామి అన్నారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాల పునః వ్యవస్థీకరణ జరిగాక మేజర్ ప్రాజెక్టులు, సంస్థలు నంద్యాల జిల్లాకు పోయాయని కర్నూలు జిల్లా దుర్భర పరిస్థితి వైసిపి నాయకులకు కనపడలేదా అన్నారు. సీమ గర్జన చేసే వైసిపి నాయకులకు సీమ సమస్యలు తెలుసా అని ప్రశ్నించారు. గుండ్రేవుల, వేదావతి పూర్తయితే అభివృద్ధి సాధ్యమని, రాయలసీమ అభివద్ధి పైన వైసిపీకి చిత్తశుద్ధి ఉందా అన్నారు. పత్తికొండ అలూరు కోడుమురులో రైతాంగం సమస్యల ఎదుర్కొంటున్నారని, అలాగే జాతీయ రహదారులు తమ ప్రభుత్వం వేస్తుందని ఆర్థిక మంత్రి చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.వైసిపి ఒక ఫెయిడ్ బ్యాచ్ జెఎసి పేరుతో ఉద్యమలు చేస్తున్నారని ఆరోపించారు. సీనియర్ నాయకులు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కోకన్వీనర్ కపిలేశ్వయ్య మాట్లాడుతూమంత్రి గుమ్మనూరు జయరాం కొన్న భూములు సస్యశ్యామలం అవుతాయని, పేకాటపైన పెట్టిన దష్టి సాగునీటి ప్రాజెక్టులపై మంత్రికి లేదన్నారు. రానున్న రోజుల్లో కర్నూలు జిల్లాలో నీటి కోసం ఘర్షణలు తప్పవన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టును తరలించండి అన్నారు. బిజెపి నాయకులు కాలింగి నరసింహ వర్మ, ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరి రాఘవేంద్ర, కాశీవిశ్వనాథ్, ఎస్‌సి మోర్చా నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

లౌకిక రాజ్యానికి అంబేద్కర్ ఎనలేని కృషి

ప్రజాశక్తి సి బెళగల్

లౌకిక రాజ్యానికి భారత రాజ్యాంగ రచయిత అంబేద్కర్ ఎనలేని కృషి చేసారని అంబేద్కర్,బాబు జగిజీవన్ రామ్ యూనియన్ మండల కమిటీ నాయకులు శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం బెళగల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. 66 వర్ధంతిని నిర్వహించారు. కులనిర్మూలనకు కట్టుబడి సమసమాజ అభివృద్ధికీ బాటలు వూసిన గొప్ప వ్యక్తి అని కొనియాడి ఆయన ఆశయసాధనకు పాటుపాడాలని కోరారు. భారత రాజ్యాంగాని కాపాడి ముందుతరాలు అప్పగించారు.

క్రీడా కారులను పరిచయం చేసుకుంటున్న విద్యాశాఖాధికారి శామ్యూపాల్

స్కూల్ గేమ్స్ ప్రారంభం

'ఉత్తమ క్రీడాకారులుగా రాణించండి'

కర్నూలు స్పోర్ట్స్ : క్రీడాకారులు తమలో దాగున్న నైపుణ్యాన్ని బయటకు తీసి ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ అన్నారు. మంగళవారం నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాకీ, బాక్సింగ్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. సందర్భంగా ఏ.డీ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడల్లో ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం కర్నూలు మండల విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ నిర్దేశించిన ప్రకారం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య, పిఈటి సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఉద్యోగార్థులకు సువర్ణ అవకాశం : కురువ సంఘం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఉద్యోగ వేటలో ఉన్న వారికి పినాక సంస్థ సువర్ణ అవకాశాన్ని ఇస్తోందని కురువ సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎంకె. రంగస్వామి మాట్లాడతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దాలనే సదుఉద్దేశంతో పినాక ఇనిస్టిట్యూట్ వారి ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా కానిస్టేబుల్ , సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) ఉద్యోగం పొందాలని అనుకుంటున్న వారికి అనంతపూర్, చిత్తూరు, కడప, కర్నూలుకి చెందిన అన్ని సామాజిక వర్గాల పేద విద్యార్థులకు తప్పనిసరిగా ఉద్యోగం సాధించేలా శిక్షణ ఇస్తూ రాష్ట్రంలోనే నెంబరు వన్ స్థానంలో ఉన్న అనంతపురం లోని సాయి గంగా ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

కర్నూలు జిల్లా కురువ సంఘం గౌరవ అధ్యక్షులు కిష్టన్న, అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న ,జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, ఆర్వి పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, జిల్లా కోశాధికారి కెసి.నాగన్న మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కురువ కులస్థులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం రూ 12000 కోచింగ్ ఫీజ్‌గా గల ఈ ఇనిస్టిట్యూట్‌లో మీరు కోచింగ్ తీసుకొనుటకు గాను కేవలం రూ.4000 చెల్లించినట్లయితే మిగిలిన మొత్తం పినాకా ఇనిస్టిట్యూట్ వారు చెల్లిస్తారని, హాస్టల్ వసతి కూడా ఉంటుందని వారు తెలిపారు. ఈ అవకాశం కేవలం మొద టి 100 మందికి మాత్రమే అని, ఆసక్తి గల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ 9 వ తేదీ లోగా పేర్లు, ఫోన్ నంబర్స్ నమోదుకు 9177764147 కు ఫోన్ చేసి నమోదు చేసుకో వాలన్నారు.

పురుషుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

నగరంలోని స్థానిక బికాంప్‌లో ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్‌కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కళావతి ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసే సమయంలో కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అన్ని కోర్సుల అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచున్నారు.

కర్నూలుకు స్టాంటన్ దొర సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - కర్నూల స్పోర్ట్స్

కర్నూలుకు స్టాంటన్ దొర సేవలు చిరస్మరణీయమని ఓరియంటల్ ఇన్సూరెన్స్ సీనియర్ జనరల్ మేనేజర్ పబ్బతి క్యాతరిన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఈసియం స్కూలులోని కమ్యూనిటీ హాల్లో రేవ విలియం ఆర్థర్ స్టాంటన్ 156 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆకర్మన్ కాల్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పి.విజయ్ కుమార్, కార్యదర్శి రమేష్‌పాయి, విశ్రాంత ప్రిన్సిపల్ అబ్రహం లింకన్, రేవ్ పాల్ ఆగస్టిన్, విశ్రాంత ప్రదన ఉపాధ్యాయులు సురేఖ ఆల్బర్ట్ పాల్గొన్నారు. అనంతరం అతిథులు పబ్బతి క్యాథరిన్ మాట్లాడుతూ సమాజ సేవకు మిషనరీలు చేసిన కృషి కొనియాదగినదని అన్నారు. కర్నూల్‌లో విద్య వ్యాప్తికి కోల్స్ హైస్కూల్, ఈసియం స్కూల్, రాక్ వుడ్, పెద్ద మార్కెట్ సమిపంలో అప్పర్ క్లాస్ స్కూల్, కాల్స్ కాలేజ్, యస్‌టిబి సి కాలేజ్ అభివృద్ధికి కృషి చేసారని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బాగ్స్, క్రీడా పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో కజిన్స్ ఫర్ క్రైస్ట్ సంస్థ ప్రతినిధులు జేసిన్ డేనియల్, రవి కుమార్, సునీల్ కుమార్, రవి కాంత్ వైఆర్‌జి వాలంటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావస్త్రశంలో మాట్లాడుతున్న పబ్బతి క్యాథరిన్

జెఎస్ బిల్డర్స్‌తో సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రతి ఒక్కరి కల సొంతిల్లు.... సొంతిల్లు కలను సాకారం చేసుకునేందుకు ఎంతో తాపత్రయ పడుతుంటారు .సొంతింటిని ఏర్పాటు చేసుకునేందుకు అనేక కష్టాలు పడి డబ్బు దాచుకుని ఇల్లు కట్టుకోవడం, పాట్లు తీసుకోవడం చేస్తుంటారు. ఇలాంటి వారి కలలను సాకారం చేస్తోంది జెఎస్ బిల్డర్స్ వారి ఆశ్రయ్ తెలివైన పెట్టుబడికి.... విలువైన స్థిరాస్తి . నగరానికి అతి సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం నందికొట్కూరు రోడ్ లో వుంది. ఇందులో ప్లాట్లు , నివాస యోగ్యమైన, అందమైన వ్యక్తిగత గృహాలు కట్టించి ఇస్తున్నారు. ప్రశాంతమైన జీవనానికి జెఎస్ బిల్డర్స్ వారి ఆశ్రయ్ ఎంచుకొని అందమైన జీవితాన్ని గడపవచ్చు అని జె ఏస్ బిల్డర్స్ అధినేత జిలాని బాష తెలిపారు.

వెంచర్ డెవలప్మెంట్స్: కుడా అప్రూవల్, ఎంట్రెన్స్ ఆర్చ్, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, ఈస్ట్ సైడ్ ముఖద్వారం, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి కనెక్షన్, వెంచర్ చుట్టు కంపౌండ్ వాల్, 40 X 30 బిటి రోడ్లు, రోడ్డుకు ఇరువైపులా చెట్లు, బిటి చిల్డ్రన్స్ పార్కు , మొక్కల పెంపకం, స్ట్రీట్ లైట్స్, ట్రాన్స్ ఫార్మర్, ఎలక్ట్రిసిటీ, వాటర్ పైప్ లైన్ సదుపాయం, ఓపన్ డ్రెయినేజ్ సిస్టమ్ కలదు. వెంచర్ మొత్తం సిసి.కెమెరాల పర్యవేక్షణలో వుంటుంది. **జెఎస్ బిల్డర్స్ ఆఫీస్ అడ్రస్: ఆపోసిట్ కెనరా బ్యాంకు, నియర్ నంద్యాల చెక్‌పోస్టు , నందికొట్కూరు రోడ్డు, కర్నూలు సెల్ :** 9030311382

జెఎస్ బిల్డర్ వెంచర్ మ్యాప్

ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

ఎపి ఆశ వర్కర్లకు కొత్త యాప్ల ద్వారా ఉద్యోగాలను కుదించాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ కుట్రను తిప్పి కొట్టాలని, ఉద్యోగ భద్రత గ్యారెంటీ ఉండాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు కార్మికులను కోరారు. కల్లూరు మండలం ఉలిందకొండ పిహెచ్‌సిలో నాగమణ, అలివేలమ్మ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జె. నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్ఎల్‌డిసిఇ ఆశ పేరుతో సర్వేలు డిసెంబర్ 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని టార్గెట్ పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని, వారిచ్చిన ఫోను నాణ్యత లేకపోవడం వల్ల సర్వరు పని చేయకపోవడం వల్ల ఆశ వర్కర్లు చేసిన సర్వే రిపోర్టు అప్లోడ్ కాకపోతే ఆమె డ్యూటీలో లేదని వేతనాల్లో కోత కోస్తాం చేతనైతే పని చేయండి లేకపోతే మానుకోండనీ అధికారులు మాట్లాడటం సరి కాదు అన్నారు. అధికారులు తక్షణమే నాణ్యతమైన సెల్ ఫోన్లు శిక్షణ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మంది ఆశా వర్కర్లు ఉన్నారని సచివాలయానికి ఒక ఆశ వర్కర్ ఉండే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, మిగతా ఆశ వర్కర్లు ఇంటికి పంపాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కార్మికులను కోరారు. లలితమ్మ, చంద్రమ్మ చిన్న మల్కాపురం నుండి ఉలిందకొండ పిహెచ్సి వచ్చిన ఆశా వర్కర్ల నాయకులు మాట్లాడారు

సీమ గర్జన సూపర్ సక్సెస్

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రాయలసీమ గర్జన సూపర్ సక్సెస్ అయ్యిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ అన్నారు. మంగళవారం సుభాష్ తన కార్యాల యంలో మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా కోరుకుం టున్నారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి చెందన నాయకుడై ఉండి కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు మద్దతు ప్రకటించకపోవడం చారిత్రక తప్పిదమం అన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు ఒరిగిందేమీ లేదు : టిడిపి

ప్రజాశక్తి - పత్తికొండ

వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు, అక్రమ కేసులు తప్ప ఒరిగిందేమీ లేదని పత్తికొండ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిని వెంకట రాముడు, జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుడిసె నరసింహులు అన్నారు. మంగళవారం పత్తికొండ టిడిపి కార్యాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ఇదేంకర్మ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌డిఒ మోహన్ దాసుకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. వైసిపి సంక్షేమ పథకాల పేరుతో పబ్బం కడుపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మనోహర్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు తిరుపాలు, తెలుగు యువత రాష్ట్ర నాయుకులు బత్తిని లోకనాథ్, నాయకులు కాకర్ల లక్ష్మి నారాయణ, గుడిసె నరసింహులు, ఎర్రగుడి వెంకట స్వామి, ఉప్పర్లపల్లి శ్రీనివాసులు, రవీంద్రనాథ్ చౌదరి, తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, పత్తికొండ మండల అధ్యక్షులు సంజప్ప, ఎస్టీ సెల్ నాయకులు సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

నేటి నుండి బీపీఈడీ ఎంపీఈడి సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరస్టట్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిపిఈడి బిపిఈడి ఎంపిఇడి రెండవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమవుతాయని పరీక్షల డిన్ విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. రెండు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షకు మొత్తం రెగ్యులర్ కింద 163 మంది విద్యార్థులు సప్లమెంటరీ కింద 63 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో మద్దిలేటి స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్, సభ్యులు

కార్పొరేట్ల కోసమే మోడీ ప్రభుత్వం

- దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమాలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- అమరవీరుల జ్యోతి జాతాలో ఎఐకెఎస్ అఖిల భారత నాయకులు

కర్నూలు బహిరంగ సభలో అభివాదం చేస్తున్న ఎఐకెఎస్ నేతలు కృష్ణ ప్రసాద్, సాగర్, కె.ప్రభాకర్ రెడ్డి తదితరులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/ ఆత్మకూరు

మోడీ ప్రభుత్వం సామాన్యుల కోసం కాదని, కార్పొరేట్ల కోసమే ఉందని ఎఐకెఎస్ అఖిల భారత కోశాధికారి కృష్ణ ప్రసాద్, నాయకులు ప్రకాశం మాస్టర్‌లు విమర్శించారు. ఎఐకెఎస్ అఖిల భారత మహాసభల సందర్భంగా తెలంగాణ నుండి ప్రారంభమయిన అమరవీరుల జ్యోతి జాతా మంగళవారం నంద్యాల జిల్లా ఆత్మకూరు మీదుగా కర్నూలు నగరానికి చేరింది. ఆత్మకూరులోని నంద్యాల టర్నింగ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో భూమికోసం, భుక్తి కోసం జరిగిన పోరాటంలో అనేక మంది రైతులు మరణించారని, వారి పోరాట ఫలితంగా మూడు వేల గ్రామాలలో 10 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేశామని, ఆ స్ఫూర్తితో 13 నుంచి కేరళ రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత రైతు మహాసభలను విజయవంతం చేసేందుకు ఈ జాతాను నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఇటీవల కాలంలో ఢిల్లీలో 365 రోజుల పాటు మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి 750 మంది రైతులు బలిదానం చేశారని, చివరకు కేంద్రం ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిపారు. అనంతరం కర్నూలు సి.క్యాంప్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రకాశం మాస్టర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. కర్షకుల, కార్మికుల సమస్యలపై అఖిల భారత మహాసభలో చర్చించనున్నామని, కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటానికి కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ జాతా ఉద్దేశమన్నారు. వ్యవసాయ చట్టాలపై పోరాడి ఆ చట్టాలను రద్దు చేస్తామని పార్లమెంట్‌లో ప్రకటించేలా ఢిల్లీ రైతాంగ ఉద్యమం సాగిందన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని, కౌలు రైతులు వ్యవసాయ కూలీలకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బిజెపికి జగన్ ఒత్తాసు

- ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

బిజెపి విధానాలకు జగన్ ప్రభుత్వం ఒత్తాసు పలుకుతోందని, కేంద్ర విధానాలను మొదట అమలు చేస్తోందని ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రయోజనాల కోసం విభజన హామీల గురించి బిజెపిని ప్రశ్నించడం లేదని అన్నారు. వారే అధికారంలో ఉండి ఎవరి మీద గర్జిస్తారని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోతే జగన్‌కు పుట్టగతులుండవన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు అన్ని పార్టీలు ఒప్పుకున్నా ఎందుకు పెట్టడం లేదని, రాజధానులతో ముడి పెట్టకుండా హైకోర్టు పెట్టే ప్రయత్నం ఎందుకు చేయరని ప్రశ్నించారు. కరువు, అకాల వర్షాలు, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఏకకాలంలో ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కర్నూలు బహిరంగ సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.రామకృష్ణ, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిఐటియు సీనియర్ నాయకులు బి.రామాంజినేయులు, ప్రజా సంఘాల నాయకులు కెవి నారాయణ, నగేష్, అబ్దుల్లా, గురు శేఖర్, జయరాజు, ప్రభాకర్, రాముడు, రాజశేఖర్, అరుణమ్మ, నరసింహులు పాల్గొన్నారు. ఆత్మకూరు బహిరంగ సభలో ఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పుస్తెల సుధాకర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు రాందాస్, రైతు సంఘం జిల్లా నాయకులు మహబూబ్ బాషా, ఎం.స్వాములు, సోమన్న, యాదాటి శ్రీరాములు, రామ్ నాయక్, రణధీర్, రామచంద్రుడు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న అఖిలభారత నాయకులు కృష్ణ ప్రసాద్

తిరుమల తరహాలో మద్దిలేటి స్వామి

క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం

- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని తిరుమల దేవస్థానం తరహాలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మద్దిలేటి స్వామి ఆలయ ప్రాంగణంలోని పాద మండపం వద్ద పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మద్దిలేటి స్వామి క్షేత్రాన్ని ప్రభుత్వ నిధులు రూ. 20 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ రంగాపురం ముఖద్వారం నుండి టోల్‌గేట్ వరకు రూ. 9 కోట్లతో డబుల్ రోడ్డు, టోల్‌గేట్ నుండి 6 లక్షల రూపాయలతో స్వామివారి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు, ఇతర పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఆలయం నిధులు రూ. 9 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఉద్యానవనం ఏర్పాటుకు స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్ విజయవాడ విద్యార్థులు ఇచ్చిన ప్రణాళికలు ఎంతో అద్భుతమని మంత్రి ప్రశంసించారు. ఆలయ పరిసరాలోలనికి ప్రవేశించేముందు ఆధ్యాత్మిక చింతన నింపేలా ముఖద్వారాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దాదాపు రూ. 7 కోట్లు స్వామి వారి ఆదాయంలో ఖర్చు చేసినా మరో రూ. 7 కోట్లు స్వామివారి ఆదాయంలో నిలువ ఉండడం, పోయిన పాలక మండలి చూపిన చొరవే అని అన్నారు. అనంతరం పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్‌గా కొమ్మూరి కొట్టాల బి.సీతారామ చంద్రుడుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మద్దిలేటి స్వామితో సహ పది మంది సభ్యులు ఎన్.తిమ్మారెడ్డి, టి.లక్ష్మీ నాయుడు, వై.ఈశ్వర్ రెడ్డి, ఏ.లక్ష్మీదేవి, బి.కృష్ణారెడ్డి, ఎం.లక్ష్మీదేవి, జి.నాగరాజమ్మ, ఏ.రామసుబ్బమ్మ, ఎం.సుశీల తదితర సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ మాజీ చైర్మన్ శ్రీరాములు, వైసిపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, సర్పంచి కోడె వెంకటేశ్వర్లు, బలపాలపల్లి సర్పంచి చిన్న మద్దమ్మ, ఎద్దులన్న, వెంకటేశ్వర్లు, మధు, నాగ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : ఎమ్మెల్యే

- జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు



మాట్లాడుతున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాలలో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా బొమ్మల సత్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీతా అమృతరాజ్, వైసిపి కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. **పాణ్యం :** ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, ఎంఇఒ కోటయ్య, ఎస్ఐ, సుధాకర్ రెడ్డి, ఇఒఆర్‌డి భాస్కర్ రావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ విరేశ్, సిపిఎం భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు వెంకటాద్రి, పెరుగు శివకృష్ణ యాదవ్, రియాజ్, ప్రతాప్‌లు నివాళ్లులర్పించారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డలో మాల మహానాడు తాలూకా అధ్యక్షులు కుందవరపు మునయ్య ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మునయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నాయకులు దశమి ప్రసాద్, శేఖర్, నేరెళ్ల కళ్యాణ్, జానీ, చెన్నయ్య ప్రతాప్, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సున్నిపెంటలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, తెలుగు విశ్వవిద్యాలయం పీఠాధిపతి ముసుగు శ్రీనివాసులు, ఎన్‌టిపిఏ.శ్రీనివాసులు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టిముక్కల ప్రకాష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, ఎంఇఒ బ్రహ్మం, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం తదితరులు నివాళ్లులర్పించారు. **డోన్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు. **సట్టి రాజశేఖర్ నాయకత్వంలో :** పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటింగ్ మాజీ కమిటీ సభ్యుడు సట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వైసిపి సీనియర్ నాయకులు అడ్వకేట్ నారాయణ, దళిత సంఘం నాయకులు శ్రీరాములు, కృష్ణంరాజు, సుంకన్న, శేఖర్ పాల్గొన్నారు. **టిడిపి ఆధ్వర్యంలో :** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి నాయకులతో కలిసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నాయకులు గంధం శ్రీనివాసులు, చాటకొండ శ్రీనివాసులు, సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే డోన్ కొత్తపేట హైస్కూల్‌లో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగనాయకులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. **రుద్రవరం :** మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు నివాళులర్పించారు. **సిరివెళ్ల :** శిరివెళ్లలోని నాయి బ్రాహ్మణ కాలనీలో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మంగలి బాల వెంకటరమణ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. **బనగానపల్లె :** పట్టణంలోని అవుకు మెట్ట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎరుకల సేవా సంఘం జిల్లా సెక్రటరీ డేగల విఘ్నేశ్వరుడు నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ఈసారి పెద్దరాముడు, ప్రధాన కార్యదర్శి ఈసారి శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు. అలాగే యస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు తప్పెట ప్రసాద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాళ్ళ లింగన్నలు నివాళులు (మిగతా 6లో..)

తలనీలాల వేలంపై ధర్మాసనం స్టే

ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో 2022-23కు గాను తల నీలాల సేకరణ వేలంపై అత్యున్నత న్యాయస్థానం స్టే విధించినట్టు తలనీలాల గుత్తేదారుడు గూడూరు లక్ష్మీనరసయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళ్తే.. గత మూడు సంవత్సరాలుగా లక్ష్మీ నరసయ్య తలనీలాల హక్కును పొందుతూ వస్తున్నాడు. గత ఏడాది తలనీలాల సేకరణకు 1.63 కోట్లకు వేలం పాడి హక్కులు దక్కించుకున్నాడు. అయితే ఈ ఏడాది డిసెంబర్ 5వ తేదీకి కాల పరిమితి ముగుస్తున్న నేపథ్యంలో ముందస్తుగా 2022-23కి తలనీలాలకు తనను గుత్తేదారుడుగా పొడిగించాలంటూ ఎండోమెంట్ శాఖ కమిషనర్‌కు విన్నవించాడు. దీంతో దీంతో ఎండోమెంట్ శాఖ కమిషనర్ గత ఏడాది రూ. కోటి 63 లక్షలు తలనీలాల వేలానికి గాను అదనంగా మరో 10 శాతం గుత్తేదారుడు లక్ష్మీనరసయ్య చెల్లించేలా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే సమయంలో అహోబిలం మఠంకు ఈవో నియామకమే చట్ట విరుద్ధమని హైకోర్టు తీర్పు వెలుబడింది. దీంతో మఠం ప్రతినిధులు 2022-2023కు తలనీలాల వేలం పాటలకు నవంబరు 23న అహోబిల మఠం వారు టెండర్లకు ఆహ్వానం పలికారు. ఈనెల 5న బిడ్ సమర్పించడానికి గడువు ఇచ్చారు. ఈ నేపథ్యంలో పాత గుత్తేదారుడు లక్ష్మీ నరసయ్య తనకు అన్యాయం జరిగిందంటూ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఎండోమెంట్ శాఖ కమిషనర్ ఉత్తర్వులను సమర్థిస్తూ 2022-23కు తలనీలాల టెండర్లను రద్దు చేయాలని ఆదేశాలిస్తూ స్టే విధించింది.

రాయలసీమ ద్రోహి సిఎం జగన్ : టిడిపి

ఉయ్యాలవాడ : రాయలసీమ ద్రోహి సిఎం జగనే అని టిడిపి మండల నాయకుడు కూడాల నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు కర్నూలులో నిర్వహించిన సీమ గర్జన అట్టర్ ప్లాప్ అయిందన్నారు. సభకు గ్రామాల నుండి బస్సులు పెట్టి తరలించారని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూల్ జిల్లాకు ఉర్దూ యూనివర్సిటీ, ఎయిర్‌పోర్ట్ కట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. హంద్రీనీవా, తెలుగు గంగా లాంటి పెద్ద ప్రాజెక్టులను ఏర్పాటు చేసి రాయలసీమను సస్యశ్యామలం చేసింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. చంద్రబాబు నాయుడు గ్రామాల్లో వేసిన సిసి రోడ్లపై వైసిపి నాయకులు తిరుగుతున్నారని, వైసిపి హయాంలో ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదని తెలిపారు. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయాలని గత పదేళ్ల క్రితమే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బోరెడ్డి నర్సిరెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా చిటికెల సలోమి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా చిటికెల సలోమి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చిటికెల సలోమి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామాన్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్యను, పట్టణ డిఎస్పీ మహేశ్వర్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీల సమస్యలపై గళం విప్పడమే గాక, వారి అభ్యున్నతికి కృషి చేశానన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ఉన్నతాధికారులకు రుణపడి ఉంటానన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజస్తున్న చిటికెల సలోమి

గిరిజన గూడెంలను అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

గిరిజన చెంచు గుడెంలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సంజీవ నగర్ తండా, బైర్లూటి గూడెం, నాగలూటి గూడెంలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఐటిడిఏ పిఒ రవీంద్రారెడ్డి, ఎంపిపి నల్లకాలువ తిరుపాలమ్మ, సర్పంచ్ నాగుల్ నాయక్, ఎంపీడీవో మోహన్ కుమార్, తహశీల్దార్ ప్రకాష్ రావు, ట్రాన్స్కో ఇఇ రమేష్ బాబు, ఎంఇఒ జానకిరామ్, వెలుగు ఎపిఓమా మహేశ్వరి, ఉపాధి ఎపిఎం నాగమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి, వైసిపి నాయకులు విజయ్ చౌదరి, రాజమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** ఏ ముఖ్యమంత్రి అందించలేని విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో 66వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి గడప తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ వారికున్న సమస్యలను కూడా అక్కడికక్కడే అధికారులతో పరిష్కరించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వైసిపి నాయకులు రెహమాన్, ఇంతియాజ్, ముజీబ్, సికిందర్, కుదుష్, అన్వర్, ఇషాక్, అధికారులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. **డోన్ :** 9వ సచివాలయం పరిధిలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వమించారు. ఆయన మాట్లాడుతూ అత్యవసర సమస్యలన్నిటినీ వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డులలోని చిన్న చిన్న సమస్యలను ఆయన వెంట వచ్చిన అధికారులకు చెప్పి వెంటనే పరిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు సుకన్య, రమణ, నాగేంద్ర, దారా హరినాథ్ రెడ్డి, సుంకన్న, వైసిపి నాయకులు దేవా, శ్యామ్, హౌసింగ్ ఏఈ వీరేంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి

సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న సప్తశైల రాజేష్

ఇతర ప్రాంతాలకెళ్తే సమాచారమివ్వండి : డిఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల సబ్ డివిజన్‌లోని ప్రజలు ఇతర ప్రాంతాలకు, వేరే ఊళ్లకు వెళ్లినప్పుడు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని డిఎస్‌పి సి.మహేశ్వర రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగదు, బంగారును అవసరమైనంత మేరకు మాత్రమే ఇంట్లో పెట్టుకోవాలని, అవసరం లేనివి బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలని సూచించారు.

బయటకు వెళ్లేటప్పుడు, ఇతర ఊర్లకు వెళ్ళేటప్పుడు, ఇంట్లో, బయట లైట్ వేసి ఉంచాలని, తలుపులకు సెంటర్ లాక్ వేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళితే, పోలీసు వారు నైట్ బీట్ వారితో ఆ ప్రదేశంలో గస్తీ నిర్వహించేలా చర్య తీసుకుంటామని తెలిపారు.

ఉన్నత విద్యలో చిన్నకంబలూరు విద్యార్థి మహమ్మద్ రఫీ ప్రతిభ

ప్రజాశక్తి - రుద్రవరం

ఉన్నత విద్యలో చిన్నకంబలూరు గ్రామానికి చెందిన నన్నె బై గారి మహమ్మద్ రఫీ ప్రతిభ చాటారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కోఆప్షన్ నెంబర్ నన్నె బై గారి మదార్ సాహెబ్, శరీవున్ దంపతుల కుమారుడు మహమ్మద్ రఫీ హర్యానాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కురుక్షేత్ర హర్యానా, 2019-,2021 బ్యాచ్ సివిల్ ఇంజనీరింగ్‌లో, జియో టెక్నికల్ ఇంజనీరింగ్, స్పెషలైజేషన్ ఎంటెక్, ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించాడు. 18వ కాన్వకేషన్‌లో మహమ్మద్ రఫీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారెడ్డి చేతుల మీదుగా డిగ్రీ ఉత్తీర్ణత పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హర్యాన సిఎం మనోహర్ లాల్ కట్టర్, గవర్నర్ బండారు దత్తాత్రేయలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంటెక్ డిగ్రీ పొందినందుకు ప్రాజెక్ట్ గైడ్ ప్రొఫెసర్ అశ్విని జైన్, అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహమ్మద్ రఫీ బాంబేలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబేలో పిహెచ్డీ చదువుతున్నారు. విద్యార్థి ఉన్నత చదువులో రాణిస్తున్నందుకు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్‌తో పాటు పలువురు ముస్లిం నాయకులు, బంధువులు విద్యార్థికి శుభాకాంక్షలు అందజేశారు.

ఇనిస్టూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారెడ్డి చేతుల మీదుగా ఉత్తీర్ణత పత్రాన్ని అందుకుంటున్న మహమ్మద్ రఫీ

ఆర్థిక సాయం అందిస్తున్న డాక్టర్ రామిరెడ్డి

పేదింటి వివాహానికి డాక్టర్ రామిరెడ్డి ఆర్థికసాయం

కోవెలకుంట్ల : పేదింటి వివాహానికి డాక్టర్ రామిరెడ్డి సేవా సమితి అధ్యక్షుడు, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామిరెడ్డి మంగళవారం ఆర్థిక సాయం చేశారు. పట్టణంలోని శ్రీరామ నగరకు చెందిన మైలారి చలమయ్య కుమార్తె మానస వివాహానికి డాక్టర్ రామిరెడ్డి రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యంతో పాటు, ఆర్థిక సహాయం అందించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సరోజ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఓటు జన్మ హక్కు : తహశీల్దార్

చాగలమర్రి : ప్రజాస్వామ్య దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు వారి జన్మహక్కు అని తహసీల్దారు విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం చాగలమర్రిలోని వాసవి డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తమ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ అన్నా సత్యనారాయణ, కరస్పాండెంట్ క్రిష్టం శివప్రసాద్, సుబ్రహ్మణ్యం గుప్త, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు వారి జన్మ హక్కు అని తహసీల్దారు ధోనిఆల్ ఫ్రెడ్ తెలిపారు. కొలిమిగుండ్ల ఎస్ఎల్ఎన్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ ధరూర్ చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్వో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్ఓ భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పాములపాడు :** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమానికి 141 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ రత్న రాధిక తెలిపారు. ఆమె మాట్లాడుతూ సోమవారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పోలింగ్ కేంద్రాలలో నిర్వహించామని, 18 నుంచి 19 వయసు గలవారు 107 మంది, 19 పైబడిన వారు 22 మంది, ఆన్లైన్లో 12 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం

నందికొట్కూరు : మండల పరిధిలోని బొల్లవరం గ్రామ సమీపంలోని రైతు పొలంలోని బావిలో మంగళవారం గుర్తుతెలియని శవం గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. రైతు ఇచ్చిన సమాచారం మేరకు బావిలో నుండి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై ఓబులేసు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఆరాధోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కాశిరెడ్డి నాయణ ఆరాధనోత్సవంలో ఎమ్మెల్యే

సంజామల : మండలంలోని ఆలవకుండ క్రాస్ రోడ్డు వద్ద వెలసిన కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో మంగళవారం జరిగిన ఆరాధోనత్సవాల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు అందరూ కలిసి జరుపుకుంటే ఆనందంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పోచ శిలా రెడ్డి, పోచ వెంకట్రాంరెడ్డి, గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

కొలిమిగుండ్ల : సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించా లని ఎంపిడిఒ సుబ్బరాజు అన్నారు. మంగళవారం మండలంలోని తోళ్ళమడుగు గ్రామ సచివాలయంను ఎంపిడిఒ సుబ్బరాజు, ఉమ్మాయిపల్లి సర్పంచ్ రాజారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యంలు ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరును ఆధారం చేసుకుని బయో మెట్రిక్ అటెండెన్స్‌ను పరిశీలించారు. అనంతరం ఉమ్మాయపల్లిలోని అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసి, మెనూను పరిశీలించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ చంద్రకళ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్ సుజన, అయా సావిత్రీ బాయి తదితరులు పాల్గొన్నారు.

దేవనగర్‌లో నీటి సమస్యను పరిష్కరించండి

నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలోని దేవనగర్‌లో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. మంగళవారం స్థానిక మీడియాతో దేవనగర్ వాసులు మాట్లాడుతూ వారానికి ఒకసారి, రెండు వారాలకు ఒకసారి పైపుల సమస్య అంటూ నీటిని సరిగ్గా వదలడం లేదన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే వేసవిలో ఇంకెలా నీటిని వదులుతారోనని అన్నారు. గత రెండేళ్ల నుంచి రెండు రోజులకు ఒకసారి తాగునీరు వదులుతున్నారని, ఒక్కోసారి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తాగునీటిని సమయానికి అందించకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన

బనగానపల్లె : గీతా జయంతి సందర్భంగా పట్టణంలోని హట్టి మునిస్వామి దేవస్థానంలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. పట్టణం లోని కస్బా పాఠశాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మహిత, అభిరాంలు భగవద్గీత పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. హెచ్ఎం సుంకన్న, తెలుగు పేట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎన్. ప్రతాప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నివారించడం కోసం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టారు. ముఖ్యమైన కూడలి, రద్దీ ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు కెమెరాలు ఉపయోగపడతాయని, కొత్తగా మరికొన్ని చోట్ల ఏర్పాటు చేశామని నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

గడివేముల : నంద్యాలలో ఈ నెల 27, 28న జరిగే సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం పాణ్యం డివిజన్ నాయకులు భాస్కర్ కోరారు. మంగళవారం గడివేములలో ఆశ, ఆటో వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఫోర్ వీల్స్ ఆటో, పెద్ద ఆటోల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా రామకృష్ణ, అధ్యక్షులుగా బాబు, కోశాధికారిగా సామన్నతో కమిటీ సభ్యులుగా ప్రభాకర్, నారాయణ, వెంకట శివుడు, బాషా, నాయుడు తదితరులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ ఆసియా, శకుంతల, మహేశ్వరమ్మ, చెన్నమ్మ, ఆటో వర్కర్స్ పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన సదస్సు

ఆత్మకూరు : లింగ వివక్షపై ఐసిడిఎస్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. లింగ వివక్షపై డిగ్రీ కాలేజీ విద్యార్థినిలకు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు దేవ జయమ్మ, నాగేశ్వరమ్మ, సూర్య కుమారి, డిగ్రీ కళాశాల లెక్చరర్లు మాట్లాడారు.

జీతాలు చెల్లింపుల్లో వివక్ష తగదు : ఎస్‌టియు

బేతంచెర్ల : ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరైంది కాదని ఎస్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్.అజాం బేగ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో మండల కార్యదర్శి మల్లేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నవంబర్ నెల జీతాలు చెల్లించి వచ్చే నెల నుంచి అయినా సరైన సమయంలో ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎస్‌టియు నాయకులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడు స్వామికి వెండి పడిగె వితరణ

పాణ్యం : మండలంలోని కొత్తూరు సుబ్బారాయుడు స్వామికి నంద్యాల పట్టణానికి చెందిన మేడం గురునాథం శెట్టి కుమారుడు మేడం గురు ప్రసాద్, ఉమాదేవి దంపతులు, వీరి కుమారుడు గురు లోహిత్‌లు 3 కేజీల 150 గ్రాముల వెండి పడిగెను మంగళవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ ఇఒ రామకృష్ణ, సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణ స్వామి శర్మ, సురేష్ శర్మ, కిట్టయ్య శర్మలు సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున టిడిపి ప్రచారం

సిరివెళ్ల : రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి టిడిపి మద్దతుదారుడు బి.రామ గోపాల్ రెడ్డి తరపున ఆ పార్టీ నేతలు మంగళవారం ముమ్మర ప్రచారం చేశారు. టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పట్టభద్రులను, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులను సంప్రదించి రామ గోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సురా రామ, మెట్ల భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీల్ చైర్ క్రికెటర్ ఫక్రుద్దీన్‌కు సన్మానం

బండి ఆత్మకూర్ : వీల్‌చైర్ క్రికెటర్‌గా దక్షిణ ఇండియా జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచిన ఫక్రుద్దీన్‌ను మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫక్రుద్దీన్ బండి ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తూ వీల్ చైర్ క్రికెటర్‌గా ప్రతిభ చాటడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి విభిన్న ప్రతిభా వంతులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగుల జెఎసి తరపున రూ. 6,300 బహుమానంగా ఫక్రుద్దీన్‌కు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ హరిత, ఎంపిడిఒ ఆఫీస్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఫక్రుద్దీన్‌ను సన్మానిస్తున్న తహశీల్దార్ ఉమారాణి తదితరులు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : ఎమ్మెల్యే

డోన్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పిస్తున్న సట్టి రాజశేఖర్ తదితరులు

డోన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ధర్మారం సుబ్బారెడ్డి తదితరులు

ఆళ్లగడ్డలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

5వ పేజీ తరువాయి.. అర్పించారు. **నందికొట్కూరు :** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ్ రాజ్ మాదిగ, విజ్జి మాదిగ, అలాగే మున్సిపాలిటీ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ కిషోర్‌లు నివాళ్లులర్పించారు. **ఉయ్యాలవాడ :** ఉయ్యాలవాడలో వెలుగు ఎపిఎం శేఖర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. సిసి గంగన్న, సిబ్బంది పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** పట్టణంలోని బొమ్మల సత్రం కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి దళిత ప్రజా సంఘాల నాయకులు మేకల లింగస్వామి ఆధ్వర్యంలో నివాళ్లులర్పించారు. **చాగలమర్రి :** చాగలమర్రిలోని బిసి సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఇన్‌చార్జి సల్లా నాగరాజు యాదవ్ నివాళులు అర్పించారు. టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, బిసి సంఘం అధ్యక్షుడు లక్ష్మి నారాయణ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ : కెవిపిఎస్

ఆత్మకూర్ : విద్యలో ప్రపంచంలోనే 32 డిగ్రీలు సాధించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏసురత్నం, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వాములు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్, దినేష్, ప్రతాప్, స్వాములు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులో అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. పాములపాడు సర్పంచి మేకల భాగ్యమ్మ, మాల మహానాడు అంకన్న, అబ్రహాం, బిఎస్‌పి స్వాములు తెలుగు యువత అధ్యక్షులు మధుకృష్ణ, సిపిఐ రమేష్, జై భీమ్ దేవ భక్తుడు, మాజీ సర్పంచి భూషణం, రాజా శేఖర్, ఎమ్మార్పీఎస్ వెంకట స్వామి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లిలో కెవిపిఎస్ జిల్లా నాయకులు సంపత్ కుమార్, మాల మహానాడు మండల అధ్యక్షులు మల్లయ్య మాట్లాడారు. నాయకులు నక్కా సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, సిపిఎం, టిడిపి, ఏఐఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. నాయకులు ఉన్నం ఎల్ల నాగయ్య, కౌన్సిలర్ రామ్మూర్తి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యకాసం మండల నాయకులు ఓబులేష్ అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి సిఐటియు నాయకులు లింగస్వామి నివాళు లర్పించారు. సిఐటియు మండల కార్యదర్శులు జి నాగమణి, వెంకట శివుడు, వ్యకాసం మండల కమిటీ సభ్యులు జయ రాముడు, సుజ్ఞానం, తిరుపతయ్య, మద్దిలేటి, ఏసన్న, సాంబ శివుడు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** సిపిఎం నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, కెవిపిఎస్ నాయకులు సుబ్బరాయుడు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాల సచివాలయం-1లో సర్పంచు పెరుమాళ్ళ శేషన్న, ఇఒఆర్‌డి పుల్లయ్య, సూపరింటెండెంట్ నాగరాజు, కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, సచివాలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి నివాళు ల్ర్పించారు.

పగిడ్యాలలో

బండి ఆత్మకూరులో..

శిరివెళ్లలో...

నందికొట్కూరులో...

నంద్యాల కలెక్టరేట్‌లో...

బనగానపల్లెలో..

పాణ్యంలో..

పాములపాడులో..

ఆత్మకూరులో..

జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - గోస్పాడు

జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షణ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోస్పాడు మండలం నెహ్రూ నగరం గ్రామంలో పొలం పత్రాలను 327 మందికి గాను 197 మందికి నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం నంద్యాల జిల్లా సర్వే శాఖ డిఐఒ రవీంద్ర పాల్‌ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు సర్వేకు సహకరించిన సర్వేయర్ వీరన్నను, ప్రస్తుత మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ అప్సర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్ రెడ్డి, ఎంపిపి ఆర్థర్ సైమన్, ఎంపీడీవో సుగుణ శ్రీ, నెహ్రు నగరం సర్పంచి శివరామరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, బిక్కిం నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

రుద్రవరం : మండలంలోని టి.లింగం దిన్నె గ్రామ ప్రజలకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. విద్యుత్తు ఏడి డిఈ సుబ్రహ్మణ్యం, ఏఈ గంగుల రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని విద్యుత్ వినియోగ దారులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఏదైనా ప్రమాదాలు జరిగిన సమయంలో ఆ సమాచారాన్ని వెంటనే ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఇవ్వాలని వినియోగదారులకు తెలియజేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రుద్రవరం : నేడు రుద్రవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు ఎంపిపి బాలస్వామి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఇష్టంతో కష్టపడి చదువాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ఇష్టంతో కష్టపడి చదివినప్పుడే మంచి మార్కులు సాధించవచ్చని ఎంఇఒ సుభాన్ 10వ తరగతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎ- పరీక్షల్లో 20కి 20 మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఒ సుభాన్ మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని కష్టపడి చదవుకుంటే సులభంగా మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ఎఫ్ఎ-1 పరీక్షలో సాధించినట్లు పబ్లిక్ పరీక్షలలో కూడా మంచి మార్కులు సాధించి గ్రామానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు సూధనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు సమరశీల పోరాటం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు పేర్కొన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ సాధన కోసం నంద్యాలలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు పాల్గొని మాట్లాడారు. కడపలో 2007లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి ప్రత్యక్షంగా 20 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుందని, ఓబులాపురంలో ఉక్కు ఫ్యాక్టరీకి గనులు కేటాయించారని తెలిపారు. ఐదుమంది ముఖ్యమంత్రులు మారినప్పటికీ కడప ఉక్కు పరిశ్రమ స్థాపన జరగకపోవడం రాయలసీమ అభివృద్ధికి తీవ్రమైన విఘాతమని అన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి వారం రోజులపాటుల కడపలో ఉక్కు ఫ్యాక్టరీని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో ప్రజా చైతన్య పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం రాయలసీమ ప్రాంత యువజన, విద్యార్థులు, అభివృద్ధిని కాక్షించే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సమరశీల ఉద్యమాలకు సన్నద్ధం కావడమే ఏకైక మార్గమన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రఫీ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రుడు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి శివ, ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిన్న, పివైఎల్ నగర నాయకులు అజిస్ తదితరులు తమ మద్దతును ప్రకటించారు.

మాట్లాడుతున్న కె.రామాంజనేయులు

టిడిపి అభ్యున్నతికి కృషి చేయండి : ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల క్లస్టర్ యూనిటీ ఇన్చార్జిలు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంకు క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్‌లు వారికి కేటాయించిన బాధ్యతలను నిర్వర్థించాలని, రాబోయే రోజుల్లో పార్టీ గెలుపునకు కీలకంగా పని చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నాయకులు రామాంజనేయులు, ఎల్ఐసి శ్రీరాములు, వలసల సుధాకర్, వెంకటాపురం చంద్ర, కామగానికుంట్ల బాలు, బబ్లూ యాదవ్, కోనేటి కాశీ విశ్వనాథ్, గుండాల జగన్, వెంకటాపురం మోహన్, గుండాల రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజల జీవితం అస్తవ్యస్తంగా మారింది : చాటకొండ శ్రీనువాసులు

సామాన్య ప్రజల జీవితం అస్తవ్యస్తంగా మారిందని టిడిపి డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడేందుకు 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి టిడిపితో కలిసి పోరాడాలన్నారు. నాయకులు గంధం శ్రీనివాసులు, మల్లిఖార్జున, జలదుర్గం విష్ణు, గురు స్వామి, చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచకపాలన కొనసాగిస్తుందని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, బిసి సాధికారత చైర్మన్ వై.నాగేశ్వరరావు అన్నారు. ప్యాపిలీ పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఈ అరాచక పాలన నుండి విముక్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గౌతం రెడ్డి, రాఘవేంద్ర, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్, సుంకయ్య, సుదర్శన్, నాగేంద్ర, అభిలాష్ రెడ్డి, మౌలాలి రెడ్డి, నారాయణ, పుల్లారెడ్డి, బాల రంగన్న, యాకోబు పాల్గొన్నారు.

బిసిలను మోసం చేస్తున్న వైసిపి : టిడిపి

ప్రజాశక్తి - డోన్

రాష్ట్రంలో సిఎం జగన్మోహన్ రెడ్డి మూడున్నరేళ్లలో ఏం చేశాడో చెప్పకుండా ఎంతో చేశారంటూ అంకెల గారడీతో బిసిలను మోసం చేస్తున్నారని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బిసి సమస్యలపై ఆర్‌డిఒకు వినతి పత్రం మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవర్ లేని పదవులు బిసిలకు ఇస్తూ, నిధులు, విధులు, అధికారాలు ఉన్న వాటిని సొంత వారికి కట్టబెడుతున్నారని అన్నారు. బిసిల సబ్ ప్లాన్ నిధులను కూడా మళ్లించి బిసిలను వంచించి, అణచివేతకు గురి చేస్తున్నారని అన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కులపై విభిన్న ప్రతిభావంతులు చేస్తున్న నిరసనకు సుబ్బారెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు, ప్రజావైద్యశాల మల్లిఖార్జున, మండల నాయకులు ఉంగరాన్ని గుండ్ల రాముడు, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, నియోజకవర్గ బిసి కమిటీ సభ్యులు వలసల సుధాకర్, ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు చిన్న రామచంద్రుడు, పెద్ద రామచంద్రుడు, గంధం చరణ్ కొచ్చెరువు శ్రీరాములు, చనుగొండ్ల జయ్యన్న, టిడిపి ప్రధాన కార్యదర్శి కోనేటి కాశీ విశ్వనాథ్, బోయ వీరాంజనేయులు, గుండాల రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

భూ పంపిణీ చేయాలి : వ్యకాసం

ప్రజాశక్తి - ఆత్మకూర్

భూమి లేని నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ జయప్రదం కోరుతూ మంగళవారం మండలంలోని కురుకుంద, అమలాపురం గూడెంలో నాగేంద్ర బాబు అధ్యక్షతన ఎం.నరసింహ నాయక్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ.600, ప్రతి కుటుంబానికి 250 రోజులు పని దినాలు కల్పించి, భూమిలేని నిరుపేదలందరికీ రెండు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలన్నారు. కురుకుంద గ్రామంలో దళితులకు ఇచ్చిన భూములు సర్వే చేసి హద్దులు చూపించి వారి భూమి వాళ్లకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లింగస్వామి, వెంకటమ్మ, లక్ష్మీదేవి, చెన్నమ్మ, పుల్లయ్య, రాముడు, లింగమ్మ, మచ్చమ్మ, అచ్చమ్మ, యాదమ్మ, వీరమ్మ, మూగెన్న, నాగమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న

ప్రజాశక్తి - నంద్యాల

అన్ని దానాలకన్నా రక్త దానం మిన్న అని నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.యస్.ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నేషనల్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నేషనల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వంద మంది పైగా విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ మేనేజర్ రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేనబాష, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.వేణుగోపాల్, కో ఆర్డినేటర్ తిరుపాలు, విజయా బ్లడ్ బాంక్ నిర్వాహకులు బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

ప్యాపిలి : ప్రతి మనిషి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి వాణిశ్రీ పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్.నితీష్ ఆధ్వర్యంలో ఆశ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాఘవేంద్ర గౌడ్, కమ్యూనిటీ ఆఫీసర్ విజయ కుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

దావా సమన్ ప్రకటన
మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No.45/2020

గుంజా లక్మిదేవి ... వాది

V/s

1) పఠాన్ మొహిద్దిన్ ఖాన్, సుమారు 55 సం॥
తండ్రి. పఠాన్ అబ్దుల్ ఖాన్, మహమ్మదీయ కులం,
ఇంటి.నెం. 4/284 మున్సిపల్ హాస్పిటల్ దగ్గర
నంద్యాల, కర్నూలు జిల్లా. ... 1వ ప్రతివాది

సదరు దావాలో వాది, 1 నుంచి 3వ ప్రతివాదుల పైన వాది స్వాధీనములో ఉన్న షెడ్యూలు దాఖల స్థిరాస్తి పైన పర్మినెంటు ఇంజక్షన్ కోరి ప్రతివాదులు అక్రమంగా షెడ్యూలు దాఖల ఆస్థిలో ప్రవేశించ కుండ దావా దాఖలు చేయగా కోర్టు వారు 1వ ప్రతివాదికి దావా సమనుకు గాను **30-12-2022వ** తేదీకి వాయిదా వేసినారు. 1వ ప్రతివాదికి ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల ఉదయము 10-30 గంటలకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలేను. లేనంతట యెక్స్ పార్టీగా తీర్మానింపబడును.

శ్రీ వి. రామచంద్రరావు గారు,

O39 R1 ఇంజక్షన్ నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A.NO. 68/2020 IN O.S.No.45/2020.

గుంజా లక్మిదేవి ....అర్జీదారురాలు

V/S

1) పఠాన్ మొహిద్దిన్ ఖాన్, సుమారు 55 సం॥ తండ్రి పఠాన్ అబ్దుల్ ఖాన్, మహమ్మదీయ కులం, ఇంటి. నెం. 4/284 మున్సిపల్ హాస్పిటల్ దగ్గర నంద్యాల,
కర్నూలు జిల్లా. ... 1వ రెస్పాడెంటు

ఈ నెంబరు అర్జీదారురాలు, 1 నుంచి 3వ రెస్పాండెంటు పైన అర్జీదారురాలు స్వాధీనములో ఉన్న షెడ్యూలు దాఖల స్థిరాస్తి పైన అర్జీదారురాలు పర్మినెంటు ఇంజక్షన్ కోరి అర్జీ దాఖలు చేయగా కోర్టు వారు 1వ రెస్పాండెటుకు నోటీసుకు గాను **30-12-2022వ** తేదికివాయిదా వేసినారు. 1వ రెస్పాండెటుకు ఏమైన ఆక్షేపణలు ఉన్నఎడల ఉదయము 10-30 గంటలకు పై కోర్టుకు హజరై ఆక్షేపణలు తెలుపుకొనవలేను. లేనంతట యెక్స్ పార్టీగా తీర్మానింపబడును

శ్రీ వి. రామచంద్రరావు గారు,
అర్జీదారురాలు అడ్వకేటు, నంద్యాల

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I. A. No 721/2021 In O.S.No 343/2021

C.శ్రీనివాసులు,
తండ్రి ఓబులేశ్వర శెట్టి,
H. No 1-5-20, లింగమయ్య వీధి,
(టౌన్ & మండలం) కర్నూలు జిల్లా.
ప్రస్తుతం నంద్యాల జిల్లా. ...Petitioner/Plaintiff

V/S

గంగిశెట్టి రామయ్య,
S/o.నాగయ్య (వ్యాపారం),
R/o H. No 8-12-30 A, విద్యానగర్,
ఆళ్లగడ్డ (టౌన్ & మండలం). కర్నూలు జిల్లా.
ప్రస్తుతం నంద్యాల జిల్లా.
...Respondent/Defendent

ప్రతివాది కి దావా సమన్లు మరియు రెస్పాండెంట్‌కు ఆర్డర్ 38 రూల్ 5 నోటీసులు అందజేయకోరి

పై దావాలో అమలు అర్జీలో దావా సమను మరియు అమలు అర్జీలో నోటీసులు అందజేయకోరి రెస్పాండెంట్ ప్రతివాది అయిన గంగిశెట్టి రామయ్య హాజరు నిమిత్తం 27-02-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసియున్నారు. కావున నీవు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్లు కానీ యెడల పై దావా అమలు అర్జీ నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా :27-02-2023

ఇట్లు
పత్తి సుబ్బరామిరెడ్డి,
వాది /పిటిషనర్ తరపు న్యాయవాది,

మహారాజశ్రీ నంద్యాల జిల్లా ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
హెచ్.యం.ఒ.పి.నెం.23/2022

టంగుటూరి లింగారెడ్డి,
తండ్రి యల్లారెడ్డి
వయస్సు 39 సం॥లు,
ఉద్యోగి, రూమ్ నెం.8,
చల్లా వెంకటయ్య సత్రం,
శ్రీశైలం దేవస్థానం, నంద్యాల జిల్లా.
...పిటీషనర్

వర్సెస్

టి.గౌతమి అలియాస్ వసుందర,
D/o టి.భాస్కర్ రెడ్డి, వయస్సు 34 సం॥,
యస్.ఆర్.సి. 17, ఆపోజిట్ యాదవ సంత్రం,
శ్రీశైలం (పోస్టు) & (మండలం),
నంద్యాల జిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్‌కు డైవర్సు తీసుకొనుటకు గాను పేపరు ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం మేమనగా పైన చెప్పబడిన హెచ్.యం.ఒ.పి.నెం.23/2022 నంబరు నందు మరియు ఐ.పి.నెం.23/2022 నందు గల రెస్పాండెంట్ గా వున్న, పై రెస్పాండెంట్ అయిన మీకు తేది 14-12-2022వ తేదిన మహారాజశ్రీ పై సీనియర్ సివిల్ జడ్జి, ఆత్మకూరు వారి కోర్టు యెదుట రెస్పాండెంట్ అయిన మీకు ఉదయం 10.30 గం॥లకు హాజరై ఏమైన అభ్యంతరములు ఉన్నచో తెల్పవలసినదిగా కోరడమైనది. లేనిచో మీ పరోక్షముగా గౌరవనీయులైన పై కోర్టువారు తీర్మానము చేయుదురు.

వాయిదా తేది : 14-12-2022
(పై కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

ఆళ్ళగడ్డ చంద్రశేఖరరావు,
బి.ఎ.యల్.యల్.బి.
పిటిషనరు తరుపున న్యాయవాది,
సెల్ నెం.7981540503